# అంతా రామమయం




నేత్రానందపర్వంగా విశ్వరూపసేవ
కేవలం భద్రాచల దేవస్థానంలో మాత్రమే జరిగే మహోత్సవం
ఉత్సవాన్ని తిలకించి పులకరించిన భక్తజనం



ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 20, జనవరి 2023 16 పేజీలు





# కమలానికి కఠిన పరీక్ష

## పొంగులేటి చుట్టూ అష్టదిగ్బంధన వ్యూహాలు

- అనుచరులను అక్కున చేర్చుకునేలా బుజ్జగింపులు
- పొంగులేటిని ఒంటరి చేయడమే లక్ష్యంగా రంగంలోకి పెద్దలు
- అదిష్టానం డైరెక్షన్‌లో సామవేద దండోపాయాలు?
- బీఆర్ఎస్ అసంతృప్తి నేతలకు టిక్కెట్ వాగ్దానాలు
- బీజేపీ టార్గెట్‌గా బీఆర్ఎస్ వ్యూహాత్మక అడుగులు
- కమలనాథుల కవచ చర్యలపై సర్వత్రా చర్చలు

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం :**
అధికార బీఆర్ఎస్‌లో అంతర్గత విభేదాలు బీజేపీకి వరంగా మారుతున్నాయి. పొంగులేటి చేరికతో జిల్లాలో ఆ పార్టీకి బలమైన పునాదులు పడతాయన్న అంశాన్ని అధికారపక్షం సైతం కొట్టివేయలేకపోతోంది. పైకి ఎంత గంభీరంగా కనిపించినా పొంగులేటి అడుగులు అధికార బీఆర్ఎస్‌ను ఆందోళనకు గురిచేస్తూనే ఉన్నాయి. ఇప్పటికే పొంగులేటిని ఒంటరి చేసేలా అధికార పార్టీ నుండి అష్టదిగ్బందన చర్యలు ఆరంభమయ్యాయి. ఆయన అనుచరులుగా ఉంటున్న వారిపై సామవేద దండోపాయాలు మొదలైపోయాయి. ఈ నేపథ్యంలో పొంగులేటి బీజేపీలో చేరితో కమలం పార్టీ ఆయనను కడుపులో పెట్టుకొని కాపాడుకోగలదా? భవిష్యత్‌లో ఆ పార్టీలో చేరబోయే వారికి భరోసా ఇవ్వగలదా? శ్రీనివాసరెడ్డికి శ్రీరామరక్షగా కేంద్రం కవచంగా నిలబడగలదా? అన్నది ఇప్పుడు అందరిని వేధిస్తున్న ప్రశ్నలుగా మారాయి. అందివచ్చిన అవకాశాన్ని బీజేపీ ఏ స్థాయిలో సద్వినియోగం చేసుకోబోతుందోనన్న ఆసక్తి కూడా అన్ని పార్టీల నేతల్లో నెలకొంది.



వివరాలు 2లో..



## మున్నేరుపై కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు..

# లైన్ క్లియర్

- దుర్గం చెరువు తరహాలో నిర్మించేందుకు అంచనాలు సిద్ధం చేస్తున్న ప్రభుత్వం
- నిధుల విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు
- ఫలించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కృషి

### సీఎం కేసీఆర్ హామీ మేరకు రూ.180 కోట్లు మంజూరు



**ఖమ్మం కార్పొరేషన్, జనవరి 19, ప్రభాతవార్త :** ఖమ్మం నగరాభివృద్ధిలో భాగంగా ప్రజా రవాణాకు ఇబ్బందులు కలగకుండా ఉండాలనే ఉద్దేశంతో నగరంలో నయాబజార్ వద్ద మున్నేరుపై బ్రిటీష్ కాలం నాటి వంతెనకు ప్రత్యామ్నాయంగా నూతన తీగల వంతెన నిర్మించేందుకు ప్రభుత్వం పరిపాలనా ఉత్తర్వులు జారీ చేసింది. గత సంవత్సరం ఆగస్టు నెలలో ఇక్కడ నూతన బ్రిడ్జి నిర్మించాలనే

2లో..

**పినపాక నియోజకవర్గ ప్రతినిధి, ప్రభాతవార్త :** మణుగూరు సబ్‌డివిజన్‌లో బొమ్మ తుపాకీ కలకలంపై పోలీసుల చర్యలు జరగకముందే అసలు తుపాకీ వేటకు బయల్దేరింది. మణుగూరు పట్టణం నడిబొడ్డున వన్య ప్రాణుల లక్ష్యంగా తుపాకీ మూడుసార్లు పేలింది. రాజకీయ ముసుగులో సామాజిక సేవ అంటూ బయల్దేరిన ఓ చోటా నాయకుడు తాజాగా తుపాకీతో కనిపించడం సంచలనంగా మారింది. తానొక యూత్ ఐకాన్‌గా తనను తాను అభివర్ణించుకుంటూ ఓ బాబు యువతను తనవైపు ఆకర్షించేందుకు కొత్తపోకడకు శ్రీకారం చుట్టారు.






2లో..

# బొమ్మ తుపాకులు.. బెదిరిస్తున్నయ్

ఇన్నాళ్లు క్రికెట్ బెట్టింగులతో యువతను పెడదోవ పట్టించిన బాబు తుపాకీ ఎక్కుపెట్టి పిట్టలు కాల్చేందుకు భారీ సైన్యాన్ని వేసుకొని వేటకు బయల్దేరాడు. ఎలాగూ బొమ్మ తుపాకీతో పెద్ద పెద్ద కాంట్రాక్టర్లు, వ్యాపారులను బయపెడితేనే పట్టించుకోలేదు తాను ఎలాగూ ఓ సైన్యాన్ని నడుపుతున్నా నన్నెవరు అడ్డుకుంటారు అనుకున్నాడో ఏమో.. ఏకంగా అసలుతుపాకీ

### వేట తుపాకులు ఊరిపై పేలుతున్నాయ్

బయటికి తీసాడు బాబు. అక్కడో ఇక్కడో గురిపెడితే ఎవరు చూస్తాడనుకున్నాడో ఏమో.. ఏకంగా పట్టణం నడిబొడ్డున సమితిసింగారం చెరువునే వేటకు వేదికగా ఎంచుకున్నాడు.

# అంతా రామమయం



భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

అంతా రామమయం ... అంటూ భక్త రామదాసు "సర్వవ్యాపకుడు" శ్రీరాముడు అని కీర్తించారు. ఆ మహనీయుని భావ బంధమును స్మరించుకుంటూ, వైకుంఠ ఏకాదశికి 16వ నాడు బహుళ ద్వాదశి రోజున భద్రాచల దేవస్థానంలోని ఉపాలయాలో పూజలందుకునే భగవదుత్సవమూర్తులందరినీ శ్రీరామచంద్రమూర్తితో పాటుగా ఒకే మండపంలో వేంచేపు చేసి, మహా ప్రభుత్వోత్సవాన్ని దివ్యవైభవంగా నిర్వహించటాన్నే "విశ్వరూపసేవ"గా సంభావిస్తారు. ఇంతటి మహోతంతును పురస్కరించుకుని గురువారం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి సన్నిధిలో నిర్వహించిన విశ్వరూప సేవ వైభవంగా జరిగింది. తొలుత గర్భాలయంలో స్వామివారికి అర్చక స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముక్కోటి దేవతల అందరిని ఒకే వేదికపై ఆశీనులు గావించగా భద్రాద్రి రామయ్య రాజాధిరాజుగా వేసి గరుడ వాహనంపై ఆశీనులు అయ్యారు. సర్వదేవతాలంకార రూపంలో దర్శనమిచ్చిన శ్రీసీతారామచంద్రస్వామిని తిలకించిన భక్తులు నేత్రనందపర్వంతో ఉప్పొంగి పోయారు. ముందుగా శ్రీస్వామి వారికి విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం జరిపారు. అనంతరం వివిధ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందంగా ముస్తాబు చేసిన బేడామండపంలో ఈ వేడుక సాంప్రదాయబద్ధంగా జరిగింది. రామయ్యతో పాటు ఇతర ఉత్సవమూర్తులకు ఆరాధన నిర్వహించి కదంబం ప్రత్యేక ప్రసాదంగా నివేదించారు.దేవస్థానం విద్వాంసుల నాదస్వరాల మధ్య ప్రత్యేక కీర్తనలు ఆలపిస్తూ వాటిని అనుగుణంగా అభిషేక సేవలు నిర్వహించారు. అనంతరం అష్టోత్తర శతనామార్చన, బంగారు పుష్పాలతో అర్చనలు చేశారు. విశ్వరూప సేవలో భాగంగా ఒకే చోట కొలువైన రామచంద్రుడితో పాటు దేవతామూర్తులందరికీ ఏకారాధన జరిగింది. ఐదు రకాల హారతులు ఇచ్చారు. కర్పూర, మహా, అష్టోత్తర, ద్వాదశ, నక్షత్ర హారతులను వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ సమర్పించారు. ఈ సందర్భంగా మహదర్బారు సేవలో రామచంద్ర మహాప్రభువుకు ఇచ్చిన దివిటీ సలాం ఉత్సవానికి ప్రత్యేకత తీసుకొచ్చింది.సాయంత్రం 6 గంటల నుండి 8.30 గంటల వరకు అత్యంత వైభవోపేతంగా కార్యక్రమం కొనసాగింది. సంవత్సర కాల పూజల్లో దోషాలు దొర్లితే వాటి ప్రాయశ్చిత్తం కోసం రామయ్య, సీత, లక్ష్మణ స్వాములతో పాటు 108 మంది దేవతామూర్తులను ఒకే చోట కొలువు దీర్చి .. ఏకకాలంలో సేవలు నిర్వహించడం విశ్వరూపసేవ విశిష్టత. ముక్కోటి ఏకాదశి రోజున ముక్కోటి దేవతలు కొలువై ఉన్నప్పుడు దర్శనం చేసుకుంటే ఎంత పుణ్యఫలమో విశ్వరూప సేవ నాడు దర్శించుకుంటే అంతటి పుణ్యం వస్తుందని అర్చకులు తెలిపారు. స్వామివారు తన విశ్వరూపాన్ని ధరించి వేంచేసి ఉండటం ద్వారా కూడా దీనికెంతో ప్రత్యేకత ఉందని వివరించారు. ఇంతటి మహోతంతు ప్రపంచంలోని దేవాలయాలలో కెల్లా కేవలం భద్రాచలంలో మాత్రమే జరగడం విశేషం. ఇంతటి మహోత్సవాన్ని వీక్షించడానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. వివిధ పూజా కార్యక్రమాలలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి బి. శివాజీ, అర్చకులు, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరుపై కేబుల్ బ్రిడ్జి నిర్మాణం పనులకు లైన్ క్లియర్

(మొదటి పేజీ తరువాయి..)

ఉద్దేశ్యంతో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్ళారు. తరచూ ట్రాఫిక్ జామ్‌లు, రోడ్డు వెడల్పు తక్కువ ఉన్న కారణంగా ప్రమాదాలు, వర్షాకాలంలో వరద ఉధృతికి మున్నేరు బ్రిడ్జి ప్రమాదకరంగా మారడం ఇలా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న ఘటనల దృష్ట్యా నూతన బ్రిడ్జి నిర్మించాలని ప్రతిపాదించారు. ఈ నెల 18న ఖమ్మం బహిరంగ సభకు విచ్చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి పువ్వాడ విజ్ఞప్తిని గుర్తు చేసుకుని మున్నేరుపై కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారు. ప్రకటించిందే తడువుగా మంత్రి స్వయంగా దగ్గరుండి నేడు పరిపాలనా ఉత్తర్వులు మంజూరు చేయించారు. సుదీర్ఘ కాలంగా ప్రజల చిరకాల స్వప్నంగా ఉన్న మున్నేరుపై కేబుల్ బ్రిడ్జి నిర్మాణంలో లైన్ క్లియర్ కావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మొత్తం బ్రిడ్జి 420మీటర్ల పొడవు ఉండగా 300మీటర్లు కేబుల్ పై విలువగా 120మీటర్లు ఆర్‌సీసీ పైఉండనుంది. నిర్మాణం పూర్తి అయితే ప్రజా రవాణాకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని, రాకపోకలు సాఫీగా సాగనున్నాయి. హైదరాబాద్ దుర్గం చెరువు నిర్మించిన కేసుల్ బ్రిడ్జి తరహాలో ఖమ్మం మున్నేరుపై రూ. 180కోట్లతో కేబుల్ బ్రిడ్జి నిర్మించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం పట్ల రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రలు ముఖ్యమంత్రి కేసీఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి నగర ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

# బొమ్మతుపాకులు బెదిరిస్తున్నాయ్

(మొదటి పేజీ తరువాయి..)

ఓ ఖరీదైన వాహనం ముందు వెనుక బైకులపై సైన్యం, తీవ్రవాది కసబ్ మాదిరి చెరువుకట్టపై తుపాకీతో స్వైరవిహారం చేస్తూ కాల్పులుజరిపిన తీరుకు విప్పలసింగారం, చెరువుముందు సింగారం గ్రామస్తులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. అప్పుడెప్పుడో దశాబ్దం కిందట నక్సల్స్, పోలీసుల మధ్య తుపాకీ పేళ్లల్లు విన్న స్థానికులు తాజాగా వినిపించిన శబ్దాలకు భయభ్రాంతులకు గురయ్యారు. రాజకీయంగా ఎదగాలనే ఆరాటం, పెద్ద పెద్ద నేతలను ఇంటికి రప్పించుకోవాలనే కోరిక బలంగా నాటుకుపోయిన బాబు ఎలాగైన ఇంకా తన గుర్తింపును పెంచుకోవాలని, సమాజంలో అందరూ తనగురించి చర్చించుకోవాలనే తీవ్రవాద లక్షణాలతో తాను పెడదోవ పడుతూ.. తనచుట్టూ ఉండేవారికి కూడా అదే నూరిపోస్తున్నాడు. ఈ ప్రాంత ఆకతాయి యువతలోని బలహీనతను పసిగట్టిన బాబు తన గొప్పకోసం ఎంచుకున్న పోకడ అత్యంత ప్రమాదకరంగా ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. గతంలో బాబు పుట్టినరోజు వేడుకలంటూ పట్టణ వీధుల్లో సృష్టించిన గలబాపై విరుచుకుపడ్డ పోలీస్‌శాఖ ఇప్పుడు బాబు వద్దకు పదేపదే రాయబారం నడపడం కూడా బాబుకు తాను ఏంచేసినా.. ఏంకాదన్న ధైర్యాన్ని తెచ్చిపెట్టాయి. బాబు బాగా బలం, బలగం కలిగిన వ్యక్తి అని అధికారపార్టీలో చేరితే బాగుంటుందని ఓ పోలీస్ అధికారి పదే పదే పాకులాడటం బాబుకు కొత్త ఆశలు రేకెత్తించాయి. దీంతో చెలరేగిపోతున్న బాబు ఎక్కడ సంపాదించాడో కానీ ఓ తుపాకీతో మాత్రం తరచూ తన సైన్యానికి తారసపడడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. వెనుకటికి ఓ కథ ఉంది.. తోటకూర నాడే అడ్డుకొని ఉంటే ఇందాక వచ్చేదా.. అని బొమ్మ తుపాకీ నేతను వదిలారు కదా.. అని అసలు తుపాకీ బయటికి తీస్తే పోలీసులకు ఇప్పటికైనా తెలిస్తే బాగుంటుందని పలువురు చర్చించుకుంటున్నారు.

# కమలానికి కఠిన పరీక్ష

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లా రాజకీయాలు కీలక మలుపులు తీసుకుంటున్నాయి. జిల్లాలో పట్టుమని పది గ్రామ పంచాయతీలలో గెలవని భారతీయ జనతా పార్టీ ప్రస్తుతం పొంగులేటి పుణ్యమా అని అధికార బీఆర్ఎస్‌ను ఆందోళనకు గురిచేస్తోంది. బీఆర్ఎస్‌లో నెలకొన్న అంతర్గత విభేదాల నేపథ్యంలో పలు వేదికలపై తన ఆవేదనను వినిపించిన పొంగులేటిని బుజ్జగించే మాట ఎలా ఉన్నా ఆయన వ్యాఖ్యలపై వేగంగా రియాక్ట్ అయింది. ఆయనకు ఇప్పటి వరకు ఇచ్చిన ఎస్కార్ట్‌ను సైతం వెనక్కు తీసుకుంటూ ఆగమేఘాల మీద ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఎపిసోడ్‌లో మరింత గొంతు పెంచిన పొంగులేటి ఉన్న ఇద్దరు గన్‌మెన్‌లను వెనక్కు తీసుకున్నా అభ్యంతరం లేదని తేల్చి చెప్పారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా జోలె పట్టుకొని అయినా ప్రజాక్షేత్రంలో చావోరేవో తేల్చుకుంటానని స్పష్టం చేశారు.

ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ అధిష్టానం తక్షణమే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నష్ట నివారణ చర్యలకు ఉపక్రమించింది. గత కొంత కాలంగా పార్టీతో అంటిముట్టనట్లు ఉంటున్న తుమ్మల నాగేశ్వరరావుతో పాటు కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావును తిరిగి దగ్గరకు చేర్చుకుంది. మరోవైపు పొంగులేటి బీజేపీలో చేరతారన్న వార్తల నేపథ్యంలో ఆయన ప్రధాన అనుచరులతో ఇప్పటికే రాయబారాలు మొదలు పెట్టింది. సామవేద దండోపాయాలతో పొంగులేటిని ఒంటరిని చేయడమే లక్ష్యంగా బీఆర్ఎస్ రంగంలోకి దిగింది. అయితే బీఆర్ఎస్ బుజ్జగింపుల ప్రభావం పొంగులేటి అనుచర వర్గంపై పెద్దగా ప్రభావం చూపనప్పటికీ రానున్న రోజుల్లో మరింత ఒత్తిడి పెంచే అవకాశాలు లేకపోలేదు. ఓ వైపు ముఖ్యమంత్రి స్థాయిలోనే ఖమ్మంపై పత్యేకంగా దృష్టి సారించడం, పొంగులేటి ఎపిసోడ్‌తో మంత్రి హరీష్‌రావును రంగంలోకి దింపడం, తుమ్మల, జలగంలను యాక్టివ్ చేయడం, కమ్యూనిస్టు పార్టీలను మరింత కలుపుకొని పోతుండటం వెరసి బీఆర్ఎస్ దృష్టి అంతా ప్రస్తుతం పొంగులేటిపైనే ఉందనడంలో అతిశయోక్తి లేదు.

## బీఆర్ఎస్ ఇస్తున్న సాంకేతాలివే :

పొంగులేటి శ్రీనివాసరెడ్డి టార్గెట్‌గా బీఆర్ఎస్ పెద్దలు సైతం రంగంలోకి దిగడం వెనుక భారీ వ్యూహమే ఉన్నట్లు తెలుస్తోంది. వ్యక్తిగతంగా బీఆర్ఎస్ పొంగులేటిని టార్గెట్ చేసినట్లు కనిపిస్తున్నా ఈ ప్రభావం మిగిలిన జిల్లాలపై పడకుండా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నట్లు కనబడుతోంది. ఖమ్మంలో బీజేపీ బలపడటం అంటూ జరిగితే అది రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్‌పై తీవ్ర ప్రభావమే చూపనుంది. ఈ నేపథ్యంలోనే ఇటీవల మహబూబాబాద్ పర్యటనకు వచ్చిన సీఎం కేసీఆర్ నోట నూకల రామచంద్రారెడ్డి పేరు వినబడటం, ఆయనకు కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడం కూడా ఇందులో భాగమేనని తెలుస్తోంది. నూకల రామచంద్రారెడ్డి కుటుంబంతో ఇటీవలే పొంగులేటి వియ్యమందుకోవడంతో ముందు చూపుతోనే సీఎం రామచంద్రారెడ్డి ఓన్ చేసుకునే విధంగా ఆయన సభలో స్మరణకు తెచ్చుకున్నట్లు కనబడుతోంది. దీనిని బట్టి చూసినా పొంగులేటి ప్రభావం తగ్గించడానికి బీఆర్ఎస్ వ్యూహమేమిటో అవగతం చేసుకోవచ్చు. మరో వైపు పొంగులేటిని ఒంటరిని చేయడం ద్వారా భవిష్యత్‌లో పార్టీ ఎవరు వీడినా ఇదే పరిస్థితి ఎదురవుతుందన్న సంకేతాలిచ్చేలా కూడా పార్టీ కదలికలు కనిపిస్తున్నాయి. తెలంగాణలో బీఆర్ఎస్ టార్గెట్ చేసిన తొలి నేత ఈటల రాజేందర్ కాగా, ప్రస్తుతం అంతకు మించే పొంగులేటిని కట్టడి చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇటీవల బీఆర్ఎస్ ఆవిర్భావ సభ ఖమ్మంలో నిర్వహించడంలో మిగిలిన కారణాలు ఏమైనా 25 శాతం పొంగులేటిని కూడా దృష్టిలో పెట్టుకునే ఖమ్మంలో ఖరారు చేసినట్లు ప్రచారం జరుగుతుంది.


## కమలం కింకర్తవ్యం ?

పొంగులేటి ఎపిసోడ్‌తో అనూహ్యంగా జిల్లా రాజకీయాలు బీజేపీ చుట్టూ తిరుగుతున్నాయి. ప్రజలతో మమేకం కావడంతో పాటు వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటారని పేరున్న పొంగులేటి బీజేపీలో చేరడం దాదాపుగా ఖాయమవగా ఇది ఆపార్టీకి అందివచ్చిన వరంగా పరిణమించబోతోంది. అయితే పొంగులేటిని కమలం పార్టీ ఏ మేరకు కడుపులో పెట్టుకొని కాపాడుతుంది అన్నది ఇప్పుడు జిల్లాలో ప్రధాన చర్చగా మారింది. పొంగులేటిని వ్యక్తిగతంగా నిలువరించే అవకాశాలు అధికార బీఆర్ఎస్‌కు లేకపోయినా ఆయన బీజేపీ జెండా కప్పుకోవడమే పెద్ద నేరమన్నట్లు ఆ పార్టీ నేతలు అప్పుడే నోటికి పనిచెబుతున్నారు. మరో వైపు పొంగులేటితో పాటు ఆయన అనుచరుల కదలికలకుపై అధికార పార్టీ నుండి ఆరాలు తీయడం కూడా ఆరంభమైపోయింది. రానున్న రోజుల్లో ఈ ఉధృతి మరింత పెరిగే సూచనలు కూడా లేకపోలేదు. ఈ నేపథ్యంలో రానున్న ఏడాది కాలమంతా పొంగులేటి కత్తిమీద సామే చేయాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని ఆయనతో పాటు ఆయన అనుచరులు కూడా అంగీకరిస్తున్నారు. అయితే ఖమ్మం నేతలకు కవచంలా నిలవడానికి కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి పెద్ద విషయమేమీ కానప్పటికీ అంత బాధ్యత తీసుకుంటుందా అన్నది వేచి చూడాల్సి ఉంది. పొంగులేటికి అండగా నిలవడంలో బీజేపీ వేసే అడుగులపై భవిష్యత్‌లో ఆ పార్టీలో చేరబోయే నేతలు కొందరు గమనిస్తుండటం గమనార్హం. పొంగులేటి ప్రభావం ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మిగిలిన జిల్లాలపై కూడా పడే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తుండటంతో పొంగులేటిని కట్టడి చేయడానికి బీఆర్ఎస్ వ్యూహాలు, ఆయనకు అండగా నిలవడంలో బీజేపీ తీసుకోబోతున్న చర్యలపై ప్రస్తుతం అందరిలో ఆసక్తి నెలకొంది.

# బీజేపీ వ్యతిరేక శక్తులతో కలిసి ముందుకు వెళ్తాం

## - సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

చండ్రుగొండ, జనవరి 19 - ప్రభాతవార్త:



బీజేపీ వ్యతిరేక శక్తులతో కలిసి ముందుకు వెళ్తామని, కమ్యూనిస్టులు లేకుండా దేశానికి భవిష్యత్తు ఉండదా అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మాజీ సీపీఎం మండల కార్యదర్శి వంకాయలపాటి శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. సంతాపం తెలిపారు. అనంతరం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... శ్రీనివాసరావు ఈ ప్రాంతంలో గుర్తింపు పొందిన నాయకుడని అన్నారు. పోడుభూముల సమస్యలపై పోరాటం చేసి 5 వేల ఎకరాల భూమిని సాధించారన్నారు. ఆయనపై ఫారెస్టు, పోలీస్ 25 కేసులు పెట్టారని, అయినా వెనుకంజ వేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఐలూరి రాంరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే అతి పెద్ద కార్యక్రమం ' కంటి వెలుగు'

**అంధత్వ నివారణ రాష్ట్రంగా తీర్చిదిద్దుదాం**

**ఎమ్మెల్యే సండ్ర**

*సత్తుపల్లి, జనవరి 19, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమం ప్రపంచంలోనే అతి పెద్ద సంక్షేమ పథకం కంటి వెలుగు అని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. సత్తుపల్లి పట్టణంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని అంధత్వ రహిత తెలంగాణ ఏర్పాటు కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని రెండవ విడత చేపట్టడం జరిగిందని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా కేంద్రమైన ఖమ్మంలో బుధవారం నలుగురు ముఖ్యమంత్రులు తెలంగాణ, ఢిల్లీ, కేరళ, పంజాబ్, కేసీఆర్, కేజ్రీవాల్, విజయన్, భగత్ సింగ్ మాన్‌లు లాంఛనంగా ప్రారంభించి ఈ పథకాన్ని ప్రపంచంలోనే అతి పెద్ద గొప్ప కార్యక్రమంగా కొనియాడారు. అలాంటి ఈ కార్యక్రమాన్ని గ్రామాలలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. 60 రోజులపాటు జరిగే ఈ కార్యక్రమలో నేరుగా ప్రజల వద్దకే వెలుగు



ప్రసాదిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. ప్రజలు సకాలంలో దృష్టి లోపాన్ని గుర్తించి కళ్ల జోళ్లు వాడితే ఆపరేషన్‌లు తగ్గుతాయని, ప్రజలందరికీ స్క్రీనింగ్ చేయించి కళ్లజోళ్లు,అవసరమైన వారికి ఆపరేషన్ కార్యక్రమాన్ని కూడా చేపట్టడం ఆయన అన్నారు. తెలంగాణలో గతంలో మూడు మెడికల్ కలేజీలు ఉండేవని, ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వం నేడు జిల్లాకు ఒకటి చొప్పున 33 మెడికల్ కళాశాలలు మంజూరు చేసిందని దీనిని బట్టి సీఎం కేసీఆర్‌కు ప్రజల పట్ల ఉన్న అభిమానం చెప్పకనే చెబుతుందని ఆ యన అన్నారు. దేశ వ్యాప్తంగా దళితబంధు, ఉచిత విద్యుత్ అమలు చేయాలని సీఎం కేసీఆర్ కృతనిశ్చయంతో ఉన్నారని, దేశ ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ఈ రోజు బీఆర్ఎస్ స్థాపించడం జరిగింది తప్ప స్వ ప్రయోజనాల కోసం కాదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర గుర్తు చేశారు. ఖమ్మంలో పెద్ద ఎత్తున జరిగిన



బహిరంగ సభను విజయవంతం చేసినందుకు పోలీసులకు, అధికారులకు, కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు ప్రతి ఒక్కరికీ పేరు పేరున ఎమ్మెల్యే సండ్ర ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, కమిషనర్ కె. సుజాత, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డా. సీతారాం, సూపరిండెంట్ డా. వెంకటేశ్వర్లు, వైద్యాధికారి డా. కిరణ్ కుమార్, వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, కౌన్సిలర్‌లు మట్టా ప్రసాద్, వీరవనేని రాధిక బాబి, షేక్ చాంద్‌పాషా, అనీల్, ప్రవీణ్ కుమార్; బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, టీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవన్, తదితరులతో పాటు వైద్య సిబ్బంది, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును ప్రారంభించిన అదనపు కలెక్టర్

*వైరారూరల్, జనవరి19,ప్రభాతవార్త:*

వైరా మండలం తాటిపూడి గ్రామంలో రెండో విడత కంటి వెలుగు ప్రోగ్రాంను అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణలోని అంధత్వానికి గురైన అన్ని ప్రాంత ప్రజలకు వారు ఎక్కడ నివసిస్తున్నా ఏమి చేస్తున్నా ఏ కంటి సమస్య ఉన్న వారైనా నివారణ మార్గాలను అత్యున్నత నాణ్యత కలిగిన వైద్య ఖర్చు లేకుండా అందుబాటులోకి తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ఆమె అన్నారు. అనంతరం గ్రామ ప్రజలకు లయన్స్ ఐ హాస్పిటల్ నిర్వాహకులు పుంద్రు శ్యామ్‌బాబు కంటి పరీక్షలు నిర్వహించి ప్రభుత్వం అందించిన కళ్ళజోళ్ళను అందించారు. కళ్ళజోడు ఉపయోగించి విధానాన్ని ప్రజలకు తగిన సూచనలు వివరించారు. కళ్ళజోడును నీటితో కడుక్కోవాలని, తర్వాత తుడవాలని, పొడిగా ఉన్న కళ్ళద్దాలు తుడిస్తే గీతలు పడతాయని పొడిగాలిలో కళ్ళజోడును ఆరనివ్వాలని లేకపోతే మెత్తని శుభ్రంగా ఉన్న బట్టతో తుడవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్



కోటిరత్నం, ఎంపిడిఓ రమాదేవి, తాటిపూడి సర్పంచ్ బట్టా పెద్ద భద్రయ్య, ఉప సర్పంచ్ మన్నెం సత్యానందం, సెక్రటరీ వేణు, ఏఎన్ఎం విజయలక్ష్మి, వార్డు మెంబర్ బి.తాతయ్య, ఎస్సీ కార్పొరేషన్ మేనేజర్ కస్తాల సత్యనారాయణ, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో కంటి వెలుగును ప్రారంభించిన ఎమ్మెల్యే

*వైరా, జనవరి19,ప్రభాతవార్త:*

వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ వైరా మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో రైతువేదిక నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు2 కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాములునాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిఒక్కరికీ స్వచ్ఛమైన కంటి చూపు అందించాలనే ఉద్దేశ్యంతో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యురాలు ఉదయలక్ష్మి, వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మార్కెట్ చైర్మన్ బిడికె.రత్నం, జెడ్పీచైర్మన్ నంబూరి కనకదుర్గ, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు లాల్‌మహ్మద్, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, 14వ వార్డు కౌన్సిలర్



దారెల్లి కోటయ్య, దార్న రాజశేఖర్, బాణాల వెంకటేశ్వర్లు, మోటపోతుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

*వైరా, జనవరి19,ప్రభాతవార్త:*

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద పండ్ల వ్యాపారి వీరమ్మ అనే మహిళకు రూ.10వేలు విలువ గల తోపుడు బండిని అందిం చారు. నిరుపేద బ్రాహ్మణుడు గుండెజబ్బుతో బాధపడుతున్న మహాలక్ష్మి అమ్మవారి గుడి అర్చకుడు అయిన వాసుదేవర శాస్త్రికి ధాతలు నంబూరి రామారావు రూ.3వేలు, కాపా మురళీకృష్ణ రూ.3వేలు, చింతనిప్పు వెంకటయ్య రూ.2వేలు, నంబూరి మధు రూ.2వేలు, క్లబ్ రూ.2వేలు ధాతలు సేకరించి రూ.12వేలను ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, జోన్ చైర్మన్ లగడ పాటి ప్రభా



కర్, మిట్ట పల్లి సత్యం బాబు, ఏపూరి రాజా రావు, పెను గొండ ఉపేంద్రరావు, చింతలపూడి వెంకటేశ్వ రరావు, చెరుకూరి శ్రీనివాసరావు, కొల్లా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## చెన్నూరు వీఆర్ఏ మృతి

*కల్లూరు, జనవరి 19, ప్రభాతవార్త*



మండల పరిధిలోని చెన్నూరు గ్రామానికి చెందిన దంతాల పెంటయ్య (72) గురువారం ఉదయం అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో రెవెన్యూ శాఖలో సేవలందిస్తూ పలువురి మన్ననలు పొందారు. పెంటయ్య పార్థీవదేహాన్ని తహశీల్దార్ బాబ్జి ప్రసాద్, ఎంపిపి బీరవల్లి రఘు, జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, సొసైటీ చైర్మన్ పాలెపు రామారావు, గ్రామ ప్రముఖులు, పాలకవర్గం తదితరులు సందర్శించి, నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. తక్షణ సహాయం క్రింద కుటుంబానికి తహశీల్దార్ ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందజేశారు. వీఆర్ఏలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి



*అన్నపురెడ్డిపల్లి, జనవరి 19, ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యం.పి.పి సున్నం లలిత కోరారు. గురువారం మండల పరిధిలోని పెద్దిరెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్యకేం ద్రం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కంటివెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శమని, కంటి చూపు చాలా ముఖ్యమైనది, ఈ పథకం ద్వారా పేదలకు కంటి వైద్య పరీక్షలతో పాటు ఉచితంగా కళ్ళ అద్దాలు అందజేయటం గొప్ప విషయమని, కే.సి.ఆర్ రెండవ విడతకు కార్యక్రమం చేపట్టటం సంతోషంగా ఉందన్నారు. అధికారులు, వైద్యసిబ్బంది ఈ పథకం ద్వారా పేదలకుమెరుగైన కంటి వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలన్నారు. వైద్య పరీక్షలకు వచ్చే వారు ఆధార్‌కార్డు,మొబైల్ ఫోనుతో పరీక్షా కేంద్రాలకు వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోవైస్ యం.పి.పి రామారావు, మండల అధ్యక్షులు సుధాకరరావు, సర్పంచ్ బసవయ్య, యం.పి.టి.సి రాణి,తహశీల్దార్ భద్రకాళి, యం.పి.ఓ సబ్బా, వైద్యాధికారి ప్రియాంక, కంటి వెలుగు ప్రాజెక్టు అధికారి తన్మయి,పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మారతమ్మకు నివాళులు అర్పించిన మదన్‌లాల్



*వైరా, జనవరి19,ప్రభాతవార్త:*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో రాయపూడి మారతమ్మ(45) మరణించిన విషయం తెలుసుకున్న వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ అక్కడికి వెళ్లి మారతమ్మ భౌతికఖాయం వదనద పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మారతమ్మ కుటుంబ సభ్యులను మదన్‌లాల్ ఓదార్చారు. నివాళి అర్పించిన వారిలో మాదినేని దుర్గాప్రసాద్, పాముల వెంకటేశ్వర్లు, అప్పం సురేష్, కొత్తా వెంకటేశ్వరరావు, కిలారి కిరణ్‌కుమార్, మాదినేని సత్యనారాయణ, కొమ్ము సైదులు తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ సురక్ష హాస్పిటల్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:



భద్రాచలం శ్రీ సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పొదెం వీరయ్య మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంలో శ్రీ సురక్ష హాస్పిటల్‌ను ప్రారంభించి హాస్పిటల్ ద్వారా ఏజెన్సీ ప్రాంత ప్రజలకు డాక్టర్ అక్కినేని లోకేష్, శ్రీక్రాంతిలు అందిస్తున్న వైద్య సేవలను అభినందించారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలకు మంచి వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుడగం శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, నాయకులు సతీష్, బాబాజీ, సీసీ ఆదిత్య, హాస్పిటల్ మేనేజర్ కొప్పుల మురళి, లక్ష్మిప్రియ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధితో ఇంటర్ విద్యార్థి మృతి

### -మృతదేహాన్ని సందర్శించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని నారాయణరావు పేట గ్రామానికి చెందిన కుర్సం జంపన్న (17) అనే ఇంటర్ చదువుతున్న విద్యార్థి అనారోగ్యంతో గురువారం మృతిచెందాడు. మృతిచెందిన విద్యార్థి జంపన్న వరంగల్‌లో ఇంటర్ చదువుతూ అనారోగ్యానికి గురయ్యాడు. గత నెల రోజులుగా హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో వైద్యచికిత్సలు పొందుతూ తీవ్ర అనారోగ్యానికి గురై బుధవారం రాత్రి మృతిచెందాడు. విద్యార్థి మృతదేహాన్ని దుమ్ముగూడెం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి, పలువురు నాయకులు గురువారం నారాయణరావుపేట గ్రామంలో సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అన్నెం సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ .. నారాయణరావుపేట శాఖలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కుర్సం సోమయ్య మనువడు జంపన్న మృతి బాధాకరమని వారి కుటుంబానికి సానుభూతి, సంతాపాన్ని ప్రకటించారు. ఆ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండదండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఆ పార్టీ నాయకులు కణితి రాముడు, కల్లూరి ఆదినారాయణ, స్థానిక సర్పంచ్ కల్లూరి రజిని, దామెర్ల శ్రీనివాసరావు, పిలకా నాగేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీని బూతు స్థాయి నుంచి బలోపేతం చేయాలి

### -ఎమ్మెల్యే పొదెం వీరయ్య

భద్రాచలం (ప్రభాతవార్త):

భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన భద్రాచలం మండల పోలింగ్ బూత్ మెంబర్స్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి ముఖ్యఅతిథిగా భద్రాచలం శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య హాజరయ్యారు. బూత్ మెంబర్స్‌ని ఉద్దేశించి టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరేల రవికుమార్, మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాస్‌రెడ్డిలు మాట్లాడుతూ.. బూత్ మెంబర్స్ పార్టీకి పునాది లాంటివారని, వారు బూత్ వారీగా ప్రజలతో మమేకమై పార్టీని ప్రతిష్ట పరచడంలో కీలక భూమిక పోషిస్తారని, 39 పోలింగ్ బూత్‌లకు బూత్‌కి నలుగురు చొప్పున కాంగ్రెస్ పార్టీ ఏజెంట్లుగా 156 మంది ప్రతి ఒక్కరు రాబోయే ఎన్నికల్లో శక్తి వంచన లేకుండా కృషి చేసి పార్టీ అభ్యర్థిని గెలిపించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ యొక్క కార్యక్రమాన్ని




ఉద్దేశించి శాసనసభ్యులు పొదెం వీరయ్య మాట్లాడుతూ.. గత ఎన్నికలకు పది రోజులు ముందుగా నన్ను భద్రాచలం ప్రాంతానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నిర్ణయించి ఇక్కడికి పంపించిందని, అప్పటికే టీఆర్ఎస్ వాళ్ళు ధూంధాంగా నియోజకవర్గంలో ప్రచారం చేస్తున్నారని, నేనెవరో మీకు తెలియకపోయినా భద్రాచలం ప్రజలు నాకు ఓటు వేశారంటే బూత్ మెంబర్లుగా ఉన్నటువంటి మీరే వార్డుల వారీగా ప్రతి ఇంటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థనైనా నన్ను బలపరిచి, నేడు ఎమ్మెల్యేగా నేను భద్రాచలంలో కొనసాగటానికి కారణమయ్యారని, భద్రాచల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పునాదులుగా ఉన్న బూత్ మెంబర్లు, కార్యకర్తలు, నాయకత్వానికి నేను నా జన్మ జన్మలకి రుణపడి ఉంటానని, రాబోయే ఎన్నికలకు ఇంతకంటే రెట్టింపు ఉత్సాహంతో బిఆర్ఎస్, బిజెపి పార్టీలను బొందపెట్టడానికి సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొలిశెట్టి రంగారావు, అడబాల వెంకటేశ్వరరావు, బంధం శ్రీనివాస్ గౌడ్, బలుసు నాగసతీష్, బత్తుల తిరుపతయ్య, గండేపల్లి హనుమంతరావు, సరేళ్ళ వెంకటేష్, తరుణ్ మిత్ర, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాసమల్ల రాము, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతిరేల సుధీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహ్మద్ ఖాన్, భద్రాచల పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.డి.ఆరిఫ్, బాబాజీ, ఖాజావలి, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి, పందాల సరిత, తుమ్మల రాణి, ఒంపోలు దేవకి, బొంత రమణ, అనురాధ, ఎం.డి.హసీనా, ఎస్.కే.వసీమా, సోంపాక నీరజ, కుమారి, విజయ, బూత్ కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# కోరేగడ్డ నిర్వాసితులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

### -కేఎన్‌పీకే అధ్యక్షుడు కొండా చరణ్

చర్ల, ప్రభాతవార్త :

చర్ల మండలంలోని రాష్ట్ర ప్రభుత్వం సీతమ్మ సాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా నిర్మిస్తున్న కరకట్ట పనులను నిలిపివేయాలని, ఈ ప్రాజెక్టు నిర్మాణం కారణంగా నిర్వాసితులు అవుతున్న రైతు కూలీలకు నష్టపరిహారం ఇవ్వాలని కోరేగడ్డ నిర్వాసితుల పోరాట కమిటీ (కేఎన్‌పీకే) ఆధ్వర్యంలో గోదావరిలో నిర్వాసితులు 3 గంటల సేపు జలదీక్ష చేపట్టారు. ఈ దీక్షకు హాజరైన కేఎన్‌పీకే అధ్యక్షుడు కొండా చరణ్ మాట్లాడుతూ .. వేలాది రైతులు ఈ ప్రాజెక్టు




నిర్మాణంలో వారి జీవనోపాధిని కోల్పోతుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వాసితులను ఆదుకుంటుందా లేక బ్రతుకు దెరువు అయిన కోరెగడ్డను ముంచినట్లు వీళ్లను కూడా ముంచుతారా అనేది రాష్ట్ర ప్రభుత్వం తేల్చుకోవాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే కోరేగడ్డ భూములను ఎంజాయ్‌మెంట్ సర్వే జరపాలని, 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నిర్వాసిత రైతు కూలీలకు నష్టపరిహారం చెల్లించాలని, నిర్వాసిత రైతు కూలీలకు ప్రతి కుటుంబానికి రూ.8లక్షలు నష్టపరిహారాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాసితులు సరెండ సావిత్రి, ఇర్పా మంగవేణి శ్యామల, సత్యవతి, సోడి అనసూర్య, రాంబాబు, కొర్సా సూరమ్మ, పాయల మంగవేణి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బిసిల కుల గణన చేపట్టి బీసీల రిజర్వేషన్లు పెంచాలి

బూర్గంపహాడ్ (ప్రభాతవార్త):

బూర్గంపహాడ్ మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలి వద్ద కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభించారు. బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు బీసీలకు గణన, బీసీల రిజర్వేషన్లు 52% పెంచాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం బహుజన సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి కే.వి.రమణ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి జిల్లా కార్యదర్శి కే.వి.రమణ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 340 బీసీ కులాల స్థితిగతులను అధ్యయనం చేసి రిజర్వేషన్ కల్పించేందుకు ఉద్దేశించి ఏర్పాటు చేశారు. ఆర్టికల్ 340 ఆధారంగా బీసీల రిజర్వేషన్ల అధ్యయనం కొరకు ఏర్పాటు చేయబడిన బిపి మండల్ కమిషన్ నివేదికలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐదు శాతం ఉన్న అగ్రకులాల కొరకు బిజెపి ప్రభుత్వం హడిగా హడావిడిగా ఇటువంటి హంగు ఆర్భాటం లేకుండా 10% రిజర్వేషన్లు కల్పించిందని అటువంటి బిజెపి 56% జనాభా కలిగిన బీసీ కులాల జనాభా గణన చేపట్టకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అత్యధిక



జనాభా కలిగినటువంటి బీసీ కులాల జనాభా గణన జరిపి జనాభా దామాషా ప్రకారం వారికి రాజకీయ రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేశారు. పినపాక నియోజకవర్గ ఇన్చార్జి అల్లం కోటి మాట్లాడుతూ.. బీసీల కుర్చీలపై అగ్రవర్ణాల కబ్జా చేశారని 56% ఉన్న బీసీలు రాజకీయ చైతన్యం లేక తమ స్థానాలని అగ్రకులాలకి అవకాశంగా ఇస్తున్నారని బాధపడ్డారు. బహుజన సమాజ్ పార్టీ బీసీల పార్టీ అని వారికి రాజకీయ అవకాశాలు అందించడం కోసం ఏర్పడిన రాజకీయ పార్టీ బహుజన సమాజ్ పార్టీ అని తెలియజేశారు. నియోజకవర్గ అధ్యక్షుడు ఇర్పా రవికుమార్ మాట్లాడుతూ.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బీసీల రిజర్వేషన్ల కొరకు భారత రాజ్యాంగంలో 340 ఆర్టికల్ ఏర్పాటు ద్వారా వారికి విద్యా ఉద్యోగ ఉపాధి వ్యవసాయ పారిశ్రామిక రంగాలలో రిజర్వేషన్ల కల్పనకు అవకాశాల కొరకు ఉద్దేశింపబడి ఏర్పాటు చేయబడినదని వివరించారు. అదేవిధంగా మాన్య శ్రీకాంత్, డిపి మండల కమిషన్ నివేదికను అమలు చేయాలని, 1989లో ఢిల్లీలో 48 గంటల దీక్ష చేపట్టడం జరిగింది. తద్వారా రిజర్వేషన్లు 27% అమలు కాబడ్డాయి. నేడు ఇదే బహుజన సమాజ్ పార్టీ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో జనాభా దామాషా ప్రకారం 27% నుండి 52% వరకు రిజర్వేషన్లు బీసీల కొరకు పెంచాలని డిమాండ్‌తో రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించబడుతున్నదని కాబట్టి ఈ విషయాన్ని బీసీ సోదరులందరూ గుర్తించి బహుజన సమాజ్ పార్టీకి వెన్నుదన్నుగా నిలవాలని సూచించారు. పాల్గొన్న నాయకులు పినపాక నియోజకవర్గం అధ్యక్షులు ఇర్పా రవికుమార్, నియోజకవర్గ ఇన్చార్జి అల్లం కోటి, భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు సోడే వీరస్వామి, జిల్లా మహిళా కన్వీనర్ పలక ఆదిలక్ష్మి, అరుణ, కేసుపాక సాధన, జిల్లా కోశాధికారి దామోదర్, జిల్లా ఈసీ మెంబర్లు కేసుపాక కృష్ణ, పాకా వెంకటేశ్వర్లు, బూర్గుల కరుణాకర్, డాక్టర్ శేషుబాబు, నల్లగట్ల రఘు, ఈసంపల్లి శివకుమార్, మాచినేని రంగబాబు తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ అంధత్వ నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం కంటి వెలుగు చేపట్టింది

## కలెక్టర్ విపి గౌతమ్

*చింతకాని, జనవరి 19, ప్రభాతవార్త :*

సంపూర్ణ అంధత్వ నిర్మూలన లక్ష్యంగా ప్రభుత్వం కంటి వెలుగు చేపట్టిందన్నారు. 2వ విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా గురువారం చింతకాని మండలం వందనం గాంధీనగర్ కాలనీ ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాలను కలెక్టర్ తనికీ చేశారు. శిబిరంలో ఏర్పాట్లను పరిశీలించారు. నిర్వహిస్తున్న రిజిష్టర్లను పరిశీలించి, నమోదులు జాగ్రత్తగా చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లాలో 55 బృందాలను ఏర్పాటు చేసి 100రోజుల్లో ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు చేపట్టేలా కార్యాచరణ చేసినట్లు తెలిపారు. కంటి వెలుగు అనగానే కంటి చూపు పరీక్ష అనే తేలికభావం ఉంటుందని, కానీ



ప్రతి మనిషికి కంటి చూపు ఎంత అవసరం అనే విషయాన్ని గుర్తించాలని ఆయన తెలిపారు. నివారించదగ్గ అంధత్వాన్ని మనం పరీక్షలు చేసుకొని వెంటనే నివారించు కోవాలని ఆయన అన్నారు. శిబిర నిర్వహణ విషయమై ముందస్తుగా విస్తృత ప్రచారం చేయాలని, ప్రజల సమీకరణ చర్యలు పకడ్బందీగా చేయాలని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు, అధికారులు, సమిష్టిగా పనిచేసి ప్రజలను భాగస్వామ్యం చేయాలని ఆయన



తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణీ డా॥ మాలతి, సర్పంచులు కోరిపల్లి సునీత, కాలంగి లలిత, ఎంపీపీ కోప్పూరి పూర్ణయ్య, ఎంపీడీవో తేలూరు శ్రీనివాసరావు, తహాశీల్దార్ మంగీలాల్, రవీంద్రప్రసాద్, పంచాయితీ కార్యదర్శులు కొండపల్లి అనిల్‌కుమార్, సేవల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ సభకు ప్రజలు బ్రహ్మారథం పట్టారు

*చింతకాని, జనవరి 19, ప్రభాతవార్త :*

ఖమ్మంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభకు ప్రజలు బ్రహ్మారథం పట్టారని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య గురువరం పేర్కొన్నారు. గాందీనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..... ఇటువంటి గొప్ప బహిరంగ సభలో ఖమ్మంలో నిర్వహించే అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రజలంతా ముఖ్యమంత్రి కేసీఆర్ వైపే ఉన్నారని బీఆర్ఎస్ ఆవిర్బావ సభ ద్వారా స్పష్టమైందన్నారు. లక్షలాదిగా ప్రజలంతా తరలివచ్చి ఆవిర్భావ సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నా మన్నారు. అదే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మున్సి పాలిటీలతో పాటు ప్రతి గ్రామం పంచాయితీకి రూ. 10లక్షలు కేటాయించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇన్ని నిదులు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి తాము ఎల్లప్పుడూ రుణపడి ఉంటామన్నారు. అలాగే జర్నలిస్టుల విషయంలో కూడా ఇళ్ళస్థలాలు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి తాము ఎల్లప్పుడూ రుణపడి ఉంటామన్నారు. అలాగే జర్నలిస్టుల విషయంలో కూడా ఇళ్ళ స్థలాలు మంజూరు చేయడం సంతోషకరమన్నారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ కిషోర్, వైస్ ఎంపీపీ గురజాల హన్మంతరావు, సర్పంచులు సంఘం



మండల అధ్యక్షుడు కన్నబోయిన కుటుంబరావు, గాంధీనగర్ సర్పంచ్ కాలనీ లలిత, నాగిలిగొండ సర్పంచ్ చాట్ల సురేష్, రైతు సమన్వయ సమితి జిల్లా కమిటీ సభ్యులు మంతెన రమేష్, మండల కమిటీ సభ్యులు గడ్డం శ్రీను, టీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి బొడ్డు వెంకటరామారావు, యువజన విభాగం మండల అధ్యక్షుడు పిన్నెల్లి శ్రీనివాస్, నాయకులు వేముల నర్సయ్య, షేక్ ఖాసీం, పప్పుల రామారావు, తునికిపాటి లక్ష్మణ్, బూరుగడ్డ లక్ష్మీనారాయణ, సతీష్ పాల్గొన్నారు.

# దేశ వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాలి

*చింతకాని, ప్రభాతవార్త :*

శ్రీలంక, పాకిస్తాన్ దేశాలలో వచ్చిన ఆహార సంక్షోబాన్ని పరిగణలోకి తీసుకొని భారతదేశంలో వ్యవసాయ రంగాన్ని బలిచేయొద్దని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నాగులవంచ వంకాయలపాటి రామయ్య, ఫంక్షన్‌హాల్‌లో రైతు సంఘం మండల కార్యదర్శి తొటకూర వెంకటనర్సయ్య అధ్యక్షతన జరిగిన చింతకాని, బోనకల్ మండల రైతుల అవగాహన సదస్సులో బొంతు రాంబాబు మాట్లాడుతూ.... సేంద్రీయ వ్యవసాయం పేరుతో శ్రీలంకలో, వరదలు మూలంగా పాకిస్తాన్‌లో ఆహార పంటలు ఉత్పత్తులు తగ్గి ప్రజలకు ఆహారం అందుబాటులో లేక ప్రజల చనిపోయే దుస్థితి ఏర్పడిందని, భారత దేశంలో పాలకులు విధేశి బహుళ జాతి కంపెనీలకు రైతులు చేతులలో ఉన్న సాగు భూములు, వ్యవసాయ ఉత్పత్తులను అప్పగించే ప్రయత్నం చేస్తున్నారని, దీనివలన భారతదేశంలో కూడా ఆహార సంక్షోభం తప్పదన్నారు. వ్యవసాయ రంగంలో కార్పొరేట్ శక్తుల చొరబాటుకు వ్యతిరేకంగా రైతులు సంఘటితంగా పోరాడాలని కోరారు. నరేంద్రమోడీ ప్రభుత్వం రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని వాగ్దానం చేసి ఎరువులు, పెట్రోల్, డీజీల్ ధరలు పెంచి వ్యవసాయం గిట్టుబటు కాకుండా చేసి రైతుల రుణభారాన్ని రెట్టింపు చేసిందని, 2013లో భారతదేశంలో రైతు కుటుంబ సగటు అప్పురూ. 47వేలు ఉంటే 2020 నాటికి 74వేలకు పెరిగిందని, అప్పులు రెట్టింపు అయినవి. తప్ప ఆదాయాలు పడిపోయాయన్నారు. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన ఇన్సూరెన్స్ పథకం కార్పొరేట్ కంపెనీలు పైసలు దోచుకునేందుకు ఉపయోగపడుతుందని రూ. 32వేల కోట్లు ఇన్సూరెన్స్ కంపెనీలు వసూలు చేసి రైతులకు వంట భీమా తిరిగి చెల్లించడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంతో సహా 28రాష్ట్రాలలో విదేశీ



పెట్టుబడులు వ్యవసాయ సేవా రంగంలో ప్రవేశిస్తున్నాయని, వ్యవసాయంలోని మిగులును విదేశీ కంపెనీలుతీసుకెళుతున్నాయని, అప్పులు రైతులకు మిగులుస్తున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పంటల భీమా పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయు నాయకులు మడుపల్లి గోపాలరావు, బోనకల్ మండల కార్యదర్శి తుళ్ళూరు రమేష్ అధ్యక్షులు కొమ్మినేని నాగేశ్వరరావు, గుడ్డూరి ఉమా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వత్సవాయి జానకి రాములు, మాదినేని రవి, రాచబంటి రాము, కొల్లి నారాయణ, పులియజ్జ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు దేశానికే ఆదర్శం

*మధిర,జనవరి 19, ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగునగురువారం జిల్లా పరిషత్



చైర్మన్ లింగాల కమల్‌రాజు మాటూరు పేట గ్రామంలో మండల ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు కంటి సమస్యలు లేకుండా చేసే చర్యల్లో భాగంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటి సమస్యలు ఉన్న వారికి పరీక్షలు చేయడంతో పాటు ఉచితంగా మందులను కళ్ళజోడు పంపిణీ చేసే కార్యక్రమం దేశంలో ఏ రాష్ట్రంలో లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, స్దానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సీనియర్ తెదేపా నాయకుడు గాజుల మృతి

*మధిర,జనవరి 19, ప్రభాతవార్త :*

మధిర పట్టణంలోని లడక్ బజార్లో నివాసముండే తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గాజుల వెంకటేశ్వర్లు (65) గురువారం తెల్లవారుజామున గుండోపోటుకు గురై మృతి చెందారు. మృతునికి ముగ్గురు కుమారులున్నారు. ఈయన మృతి చెందిన విషాన్ని తెలుసుకున్న పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా॥ వాసిరెడ్డి రామనాథం, మధిర పట్టణ అధ్యక్షులు మల్లాది హన్మంతరావు, కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు, రాష్ట్ర నాయకులు మైనేడ్ జగన్, కౌన్సిలర్ వంకాయలపాటి నాగేశ్వరరావు, అనపర్తి దేహాన్ని సందర్శించి పార్టీ జెండాను కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి మాట్లాడుతూ.... తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఆర్టీ సిద్ధాంతాలను నమ్మి చివరి వరకు పార్టీ కోసమే పనిచేసిన గాజుల వెంకటేశ్వర్లు సేవలను ప్రస్తుతించారు. ఆయన మృతి పార్టీకి తీరనిలోటని ఆయన కుటుంబనికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరమాచనేని అశోక్, సట్టు వెంకటేశ్వరులు, నిడమానూరి సాయి, మైనీడు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.






# కెరీర్ గైడెన్స్‌పై అవగాహన



*బోనకల్, జనవరి 19, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని గోవిందాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9,10వ తరగతి విద్యార్థులకు ఇండియా లిటరసీ ప్రాఎక్టు ఆధ్వర్యంలో కేరీర్ గైడ్ కోట కిషోర్‌బాబు గురువారం విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు 10వ తరగతి తర్వాత వివిధ కోర్సులు వాటి వలన పొందే అవకాశాలు తెలుపుతూ హాలండ్ యాక్టీవిటీ ద్వారా విద్యార్థులు వారి ఆసక్తి అభిరుచులకు అనుగుణంగా ఎటువంటి కెరీర్‌ను ఎంచుకోవాలో పూర్తి అవగాహన కల్పించారు. అలాగే ప్రాజెక్టు యొక్క చాట్ బాట్, హెల్ప లైన్ నెంబర్ల ద్వార కోర్సులు, వివిద సంస్ధలు అందించే ఉపకార వేతనాలు, విద్యార్దులు యొక్క వ్యక్తిత్వం వంటి అంశాలుపై మరింత సమాచారాన్ని పొందవచ్చుని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్ లక్ష్మీరాజ్యం మాట్లాడుతూ.... విద్యార్థులు విద్య అవకాశాలు కోర్సులుపై సరైన అవగాహన లేకపోవడం వలన ఇబ్బంది పడే విద్యార్థులకు ఈ కార్యక్రమం వలన విద్యార్థుల అనుమానాలను నివృత్తి చేస్తూ మంచి మార్గాన్ని ఎంచుకునేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. సరైన సమయంలో మంచి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ఇండియా లిటరసీ ప్రాజెక్టుకు పాఠశాల తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శివ, బాలస్వామి, రాజు, శ్యామ్, ప్రసాద్, లక్ష్మణ్‌రావు, రాములు, భవాని, పాల్గొన్నరు.

# కంటి వెలుగు కేంద్రాలను పరిశీలించిన భట్టి



*మధిర, జనవరి 19, ప్రభాతవార్త :*

మధిర మండల పరిధిలోఇన మాటూరుపేట, దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాలను గురువారం మధిర ఎమ్మెల్యే సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సందర్శించారు. దెందుకూరు మాటూరు గ్రామాలలో ఏర్పాటు చేసిన శిబిరంలో వైద్య సిబ్బంది శిబిరానికి వచ్చిన ప్రజల పట్ల నిర్వహిస్తున్న పరీక్షలను ఆయన స్వయంగా పరిశీలించారు. ప్రభుత్వం అందుబాటులో ఉంచిన కళ్ళజోళ్ళను స్వయంగా తాను పెట్టుకుని చూసిన భట్టి విక్రమార్క ప్రజలకు కంటి పరీక్షలను హాడావుడిగా కాకుండా అన్ని విధాల పరీక్షించి అవసరమైన మందులతో పాటు కంటి అద్దాలను అందజేయాలని, అవసరమైతే శస్త్ర చికిత్సలు నిర్వహించేందుకు గాను ప్రత్యేక చొరవ తీసుకోవాలని వైద్య అధికారులకు నేత్ర వైద్య సిబ్బందికి5 ఆయన సూచించారు. ఆయన శిబిరాలను సందర్శించిన సందర్భంగా పలువురు వృద్దులు మహిళలు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.




## ఇంటి నుంచి బయటికి వెళ్లిపోయిన విద్యార్థి

పాల్వంచ క్రైం, జనవరి 19 - ప్రభాతవార్త:



తన తండ్రి తాను ఎలా చదువుతున్నాడో తెలుసుకునేందుకు పాఠశాలకు వచ్చాడన్న కోపంతో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థి ఇంటి నుంచి పారిపోయిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. పాల్వంచ పట్టణానికి చెందిన ఎండీ షఫీ కుమారుడు అనాస్ నవభారత్ స్కూల్‌లో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. అయితే తన కుమారుడు ఎలా చదువుతున్నాడో తెలుసుకునేందుకు తండ్రి పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయులను సంప్రదించాడు. అయితే తన గురించి ఆరా తీయడానికి పాఠశాలకు తన తండ్రి రావడం ఏంటని అవమానంగా భావించాడో ఏంటో తెలియదు కాదు అనాస్ ఇంట్లో ఉన్న రూ.90 వేల నగదుతో పాటు సైకిల్‌పై గురువారం సాయంత్రం 5 గంటల సమయంలో బయటికి వెళ్లిపోయాడు. రాత్రి వరకు కుమారుడు రాకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు తెలిసిన వారిని, బందుమిత్రులు, స్నేహితులను సంప్రదించినా ఆచూకీ తెలియరాలేదు. దీంతో పాల్వంచ పట్టణ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. ఆచూకీ తెలిసిన వారు 9866356525 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## వార్తా క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్సైలు

పాల్వంచ క్రైం, జనవరి 19 - ప్రభాతవార్త:



వార్తా దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్లను పాల్వంచ టౌన్ ఎస్సై నరేష్, రెండవ ఎస్సై ప్రవీణ్‌లు ఆవిష్కరించారు. వార్తా పత్రికలో వస్తున్న కథనాలను వారు ప్రశంసించారు. ప్రజలకు కళ్లకు కట్టినట్లు నిజాలను బయట పెడుతున్న ఏకైక పత్రిక వార్తా పత్రిక అని అన్నారు. జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, పాల్వంచ క్రైం రిపోర్టర్ కిషోర్, మున్సిపల్ రిపోర్టర్ క్రాంతికుమార్, ఏఎస్సై కస్తూరి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్‌కేఎం సూపర్‌మార్కెట్‌కు జరిమానా

పాల్వంచ క్రైం, జనవరి 19 - ప్రభాతవార్త:

కాలం చెల్లిన చాక్లెట్లను అమ్ముతున్న పాల్వంచ పట్టణంలోని ఎస్‌కేఎం సూపర్‌మార్కెట్‌కు మున్సిపల్ అధికారులు జరిమానా విధించారు. చాక్లెట్ల గడువు తేదీ ముగిసినప్పటికీ స్టాక్‌ను తొలగించకుండా విక్రయిస్తున్నట్లు తెలుసుకున్న మున్సిపల్ అధికారులు అక్కడికి చేరుకొని తనిఖీ చేపట్టారు. నిర్ధారణ కావడంతో జరిమానా విధించారు.

## జనసేన ఆధ్వర్యంలో బాధితునికి నిత్యావసరాలు పంపిణీ

ములకలపల్లి, జనవరి 19 ప్రభాతవార్త :

ములకలపల్లి మండల కేంద్రంలో భగత్‌సింగ్ నగర్‌కు చెందిన తాళ్ల శ్రీను పెయింటింగ్ పనులు చేస్తున్న సమయంలో భవనంపై నుంచి జారిపడటంతో ఎడమచేయి విరిగింది. దీంతో సర్జరీకి రూ.లక్ష అవసరం అవుతుందని వైద్యులు తెలిపారు. అయితే ఆయన ఆర్థికపరిస్థితి సరిగా లేకపోవడంతో ఈ విషయం తెలుసుకున్న జనసేన మండల అధ్యక్షుడు తాటికొండ ప్రవీణ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను నాయకులతో కలిసి గురువారం ఆయన నివాసానికి వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వీరభద్రం, గరిక రాంబాబు, బొక్కా వెంకటేశ్వర్లు, నాతి సాయి, అలుగుల శ్రావణ్, మోటా సుధాకర్, డాక్టర్ రఫీపాషా, బర్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మైనింగ్ ఇంజనీరింగ్ సెక్షన్ చైర్మన్‌గా జానకీరాం

కొత్తగూడెం, జనవరి 19 - ప్రభాతవార్త:

మైనింగ్ ఇంజనీరింగ్ సెక్షన్ చైర్మన్‌గా సోలార్ ఎనర్జీ జీఎం జానకీరాం, హానరరీ సెక్రటరీగా హెచ్‌వోడీ ఆఫ్ మైనింగ్ కరుణకుమార్‌లను లోకల్ యూనిట్ కొత్తగూడెంకు ఎన్నుకున్నారు. కొత్తగూడెం సింగరేణి లిమిటెడ్ లోకల్ యూనిట్ అయిన ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ను చైర్మన్, కౌన్సిల్ మెంబర్లు సందర్శించారు. చైర్మన్ సందీప్‌కుమార్, కౌన్సిల్ మెంబర్లు చౌండే గౌడ, రాకేష్ కుమార్ రాథోర్, బ్రహ్మారెడ్డిలు సింగరేణి హెడ్డాఫీస్‌లో సమావేశం నిర్వహించారు. వివిధ విభాగాల జీఎంలు పాల్గొన్నారు. అనంతరం



లోకల్ యూనిట్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.శ్రీకాంత్, సీహెచ్ రవికుమార్, ఏఎల్ఎస్‌వీ సుశీల్ వర్మ అడిషనల్ మేనేజర్లు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-జడ్పీటిసి హనుమంతు,**

**ఎంపీపీ మంజు భార్గవి**

అశ్వాపల్లి, ప్రభాతవార్త ::

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన రెండో విడత కంటి వెలుగు పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, జడ్పీటిసి కొమరం హనుమంతు అన్నారు. గురువారం మండల పరిధిలోని రాయపాడు ప్రాథమిక పాఠశాలలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామ ప్రజలతో వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం రాకముందు కంటి పరీక్షల కోసం ఎంతో దూరం వెళ్లి సొంత డబ్బుతో ఖర్చు పెట్టుకుని కంటి



ఆపరేషన్‌లను చేయించుకోవాల్సిన పరిస్థితి ఉండేదని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ పెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని నిరుపేదలకు ఎంతో ఉపయోగపడేలా ఆయా గ్రామాలలో ఏర్పాటు చేయడం వలన ప్రజలు ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారని వారు అన్నారు. ఇలాంటి పథకాలను, ఇలాంటి కార్యక్రమాలను నిరుపేద కుటుంబాలకు అందేలా అందించేలా చేసేది ఒక్క తెలంగాణ ప్రభుత్వమేనని వారు అన్నారు. ప్రజలు ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అలానే మండలంలో అన్ని గ్రామాలలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తారని, ప్రజలు ఎవరు ఆందోళన పడవద్దు అని, అందుబాటులో ఉన్న గ్రామాలలో ఏర్పాటు చేస్తారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యే అధికారి వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ ట్రేస్ ఎల్లయ్య, తహసీల్దార్ స్వాధీయ సుల్తానా, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు నర్సింహారావు, వైద్యాధికారులు సంఘమిత్ర రేవంత్, ఎంపీఓ వీరభద్రం, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగును సద్వినియోగం చేసుకోండి

**-జడ్పీటీసీ, ఎంపీపీలు**

ములకలపల్లి, జనవరి 19 ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలుచేస్తున్న కంటివెలుగు రెండవ విడత కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ సున్నం నాగమణి, ఎంపీపీ మట్ల నాగమణిలు అన్నారు. గురువారం మండల పరిధిలోని రామచంద్రాపురం పంచాయతీలోని ప్రాథమికోన్నత పాఠశాలలో కంటివెలుగు కార్యక్రమాన్ని వారు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టిలోపం లేని తెలంగాణగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమం చేపట్టిందని, ప్రజలకు కంటివెలుగు ద్వారా పరీక్షలు చేయించే విషయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు భాగస్వాములై విజయవంతం చేసేలా కృషిచేయాలన్నారు. మండల ప్రత్యేకాధికారి బాలు, ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు, ఎంపీవో లక్ష్మయ్య, వైద్యులు సాయికల్యాణ్, క్యాంపు డాక్టర్ పద్మకుమార్, కంటి వైద్యులు సాయికృష్ణ, డేటా ఎంట్రీ ఆఫీసర్ రమేష్‌బాబు, ఎంపీటీసీ కొర్రి భద్రయ్య, సర్పంచ్ సున్నం సుధాకర్, ఆసుపత్రి, ఆశావర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## జేవీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో చంద్రుకుంట, కొత్త గంగారం గ్రామాల్లో మోటార్లు అందజేత

ములకలపల్లి, జనవరి 19 ప్రభాతవార్త :



జలగం వెంగళరావు ట్రస్టు (జేవీఆర్) ఆధ్వర్యంలో మండల పరిధిలోని కొత్తగంగారం, చంద్రుకుంట గ్రామాల్లో రాజబాబు, గడ్డం వెంకటేశ్వర్లు అనే రైతులకు మాజీ మంత్రి జలగం ప్రసాదరావు అందించిన మోటార్లను స్విచ్‌ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జలగం మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామాల్లో రైతులకు వ్యవసాయ సాగు నిమిత్తం అవసరమైన విద్యుత్ మోటార్లను, స్టార్టర్లను కూడా అందించడం జరుగుతుందని, ట్రస్టు ద్వారా ఇప్పటికే చాలామంది గిరిజన రైతులకు వీటిని అందించడం జరిగిందని, వీటి ద్వారా గిరిజన రైతులు ఆర్థికంగా వ్యవసాయ సాగులో అభివృద్ధి సాధిస్తున్నారన్నారు. ట్రాన్స్‌కో స్టేట్ రెగ్యులేటర్ కమిటీ సభ్యులు తన్నీరు శ్రీరంగరావు, ఎంపీటీసీలు మడకం విజయ, తులసి, సునీత, తాండ్ర రాంబాబు, ట్రాన్స్‌కో ఎస్ఈ, డీఈ, ఏఈ, రైతులు పాల్గొన్నారు.

# కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్**

జూలూరుపాడు, జనవరి 19 - ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో ఏ ఒక్కరూ కంటి సమస్యతో బాధపడకూడదని, సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. కంటివెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వైద్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా శిబిరాలు ఏర్పాటు చేసి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలను కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎదళ్లపల్లి కళాశ్రీ, ఎంపీపీ లావుడ్యా సోని, జెడ్పీటీసీ కళావతి, సహకార సంఘం చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి, ఎల్లంకి సత్యనారాయణ, ఎదళ్లపల్లి వీరభద్రం, లకావత్ గిరిబాబు, సతీష్‌కుమార్, దుద్దుకూరి మధుసూధన్‌రావు, చౌడం నరసింహారావు, రోకటి సురేష్, వైద్యాధికారి రాకేష్, తహసీల్దార్ లూథర్ విల్సన్, ఎంపీవో దండెం రామారావులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలి

**- ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**



కొత్తగూడెం, జనవరి 19 - ప్రభాతవార్త: సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకం మీ ఇంటికి వెలుగు లాంటిదని, ప్రతీ ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. రామవరం 6వ వార్డులో కంటి వెలుగు పథకాన్ని ఆయన ప్రారంభించి ప్రజలకు కళ్లజోళ్లు పంపిణీ చేశారు. కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకమైన కంటి వెలుగు పథకాన్ని ప్రవేశపెట్టారని, తెలంగాణలో ప్రవేశపెట్టే పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలు చేయట్లేదని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో పనిచేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, కమిషనర్ రఘు, తహసీల్దార్ రామకృష్ణ, కంటివెలుగు జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ పర్శా నాయక్, డిప్యూటీ డీఎంహెచ్‌వో మణికంఠ రెడ్డి, వైద్యాధికారులు ఇమ్మానియేల్, రాజేశ్వరి, రాము, పీఎంవో తరుణ్, కౌన్సిలర్ జమలయ్య, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించిన జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల

చుంచుపల్లి, జనవరి 19 - ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు రెండో విడత కార్యక్రమాన్ని మండలంలోని పెనగడప జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. 18 సంవత్సరాలు పైబడిన వారు ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకొని అవసరమైన వారికి వెంటనే రీడింగ్ కంటి అద్దాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే విధంగా వారి కంటి చూపునకు సరిపడని అద్దాలు లేకపోతే వారికి ఆర్డర్ పెట్టి అవి వచ్చిన వెంటనే ఆరోగ్య కార్యకర్తల ద్వారా పంపిణీ చేస్తారన్నారు. ఎంపీపీ బాదావత్ శాంతి మాట్లాడుతూ... ప్రభుత్వం ఉచితంగా ప్రవేశపెట్టిన కంటి పరీక్షలు నిర్వహిస్తున్నందున చుంచుపల్లి మండల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మల్లికార్జున్‌రావు, సర్పంచ్ మలోత్ కళావతి, ఉప సర్పంచ్ కట్టా సంతోష్ ఎంపీటీసీ అచ్చా నాగమణి, కో ఆప్షన్ మెంబర్ ఆరీఫ్, కంటివెలుగు మండల ప్రత్యేకాధికారి విద్యాలత, తహసీల్దార్ కృష్ణప్రసాద్, ఎంపీడీవో రమేష్, ఎంపీవో సత్యనారాయణ, డాక్టర్ నేహాఅంబ్రిన్‌లు పాల్గొన్నారు.

## కంటివెలుగు శిబిరం ప్రారంభం

చంద్రుగొండ, జనవరి 19 - ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత కంటి వెలుగులో భాగంగా గురువారం చంద్రుగొండ రైతు వేదికను ఎంపీపీ పార్వతి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు. గ్రామంలోని 200 మందికి పైగా ఈ కార్యక్రమంలో కంటి పరీక్షలు చేయించుకొని అవసరమైన వారికి కళ్లద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమం సుమారు 23 రోజులు జరుగుతుందని, డాక్టర్ తనూజ అన్నారు. మండలంలోని ప్రతీ పంచాయతీలో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ఆ గ్రామాల్లోని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో స్పెషల్ ఆఫీజర్ సంజీవరావు, తహసీల్దార్ రవికుమార్, జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి, దారాబాబు, గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, వైస్ ఎంపీపీ నరుకుల సత్యనారాయణ, జిల్లా కో ఆప్షన్ సేభ్యులు రసూల్, హెడ్ నర్స్ శంకరమ్మ, హిమాం, మోహన్‌రావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## ప్రచార కరపత్రాలు ఆవిష్కరించిన నాయకులు

కొత్తగూడెం టౌన్, జనవరి 19 - ప్రభాతవార్త:



ఈనెల 29వ తేదీన కొత్తగూడెం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్‌లో తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం ఆధ్వర్యంలో జరిగే దివ్యాంగ మిత్రుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. శేషగిరి భవన్‌లో టీవీపీఎస్ నాయకులతో కలిసి ఆయన ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. పట్టుదల పెట్టుబడిగా ఉంటే అంగవైకల్యం వారికి అడ్డుకాబోదని పేర్కొన్నారు. దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు ఆరేండ్లుగా టీవీపీఎస్ నాయకులు చేస్తున్న కృషిని ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వై.శ్రీనివాస్‌రెడ్డి, గుండపనేని సతీస్, గట్ల రమేష్, కాటి నాగేశ్వరరావు, యూసఫ్, రఫి, మల్లేషం పాల్గొన్నారు.

## రేపటి నుంచి కథా కవితా కార్యకశాల

కొత్తగూడెం, జనవరి 19 - ప్రభాతవార్త:

ఈ నెల 21, 22 తేదీల్లో కొత్తగూడెం క్లబ్‌లో కథాకవితా కార్యశాల పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 8,9,10 తరగతి విద్యార్థులకు ఈ పోటీలను నిర్వహిస్తున్నామని, ప్రతీ పాఠశాల నుంచి తరగతికి ఇద్దరు చొప్పున ఆరుగురు విద్యార్థులను కార్యశాలకు పంపించాలని హెచ్‌ఎంలు, పాఠశాలల యాజమాన్యాలను వారు కోరారు. ఆసక్తి కలిగిన ఆరుగురు విద్యార్థులను కార్యశాలకు పంపించాలన్నారు. హాజరైన వారికి మద్యాహ్న భోజనం ఉంటుందని చెప్పారు.

## శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

పాల్వంచ, జనవరి 19 - ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణానికి చెందని కాంట్రాక్టర్స్ కాలనీలోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు కేపటీ 2వ స్థాయి రిజల్ట్‌లో విజయ ఢంకా మోగించారు. 2022-23 విద్యాసంవత్సరానికి గాను జరిగిన ఈ పరీక్షలో మొత్తం 37 మంది విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనపర్చారు. ఇందులో నలుగురు విద్యార్థులు నగదు బహుమతులు, 33 మంది విద్యార్థులు మెడల్స్ సాధజంచారు. వీరిని ప్రిన్సిపాల్ ఇస్మాయిల్, హైస్కూల్ కో ఆర్డినేటర్ కృష్ణారావు, డీన్ నాగేశ్వరరావు, సీ ఇంచార్జి నరేష్, ప్రైమరీ ఇంచార్జి వర్ధిని, పీపీటీ ఇంచార్జి శిరీష పాల్గొన్నారు.

## ఐటీడీఏ పీవోకు బాధిత కుటుంబం వినతి

ములకలపల్లి, జనవరి 19 ప్రభాతవార్త :

మండల పరిధిలోని మూకమామిడి పంచాయతీలోని ఏనుగు అప్పయ్యనగర్ గ్రామానికి వచ్చిన ఐటీడీఏ పీవో పోట్రు గౌతమ్‌ను రాచన్నపేట గ్రామానికి చెందిన బహిష్కరణకు గురైన పెనుబల్లి శ్రీనివాస్ బాధిత కుటుంబం గురువారం ఆయన్ను కలిసి తమ సమస్యను పరిష్కరించాలని విన్నవించారు. ఈ విషయంలో ఎస్సై గ్రామపెద్దలపై సాధారణ కేసు పెట్టి వారికి సహకరిస్తున్నారని, ఈ విషయంలో తమకు న్యాయం చేయాలని పీవోను కోరారు. న్యాయం జరగకపోతే కోర్టును సైతం ఆశ్రయిస్తామని పీవోకు తెలపడంతో ఈ విషయాన్ని ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు.




## కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీపీ

లక్ష్మీదేవిపల్లి, జనవరి 19 - ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వెలుగు కార్యక్రమాన్ని మండలంలోని రేగళ్లపాడు, రేగళ్ల పంచాయతీల్లో ఎంపీపీ భూక్యా సోనా ప్రారంభించారు. ప్రతీ ఒక్కరూ ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, మండల ప్రత్యేకాధికారి మనోహర్, ఎంపీడీవో రామారావు, ఎంపీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ నాగరాజు, వైద్యాధికారి స్వప్న, సర్పంచ్‌లు భద్రి, సుశీల, ఉప సర్పంచ్‌లు సక్రు, వెంకట్, పంచాయతీ కార్యదర్శులు ఇస్మాయిల్, పుల్లయ్య పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ వినియోగదారులతో సమావేశం

కొత్తగూడెం టౌన్, జనవరి 19 - ప్రభాతవార్త:

విద్యుత్ వినియోగదారుల సమస్యలు, పరిష్కార మార్గాలపై ఈనెల 20వ తేదీన శుక్రవారం నాడు కొత్తగూడెం క్లబ్‌లో రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి ప్రతినిధులతో ముఖాముఖి సమావేశం నిర్వహిస్తున్నట్లు టీఎస్ఎన్‌పీడీసీఎల్ పర్యవేక్షక ఇంజనీర్ కే.రమేష్ తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి మద్యాహ్నం ఒంటిగంట వరకు సమావేశం ఉంటుందని, జిల్లాలోని విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వజ్రమ్మ మృతికి టీబీజీకేఎస్ నాయకుల ఘన నివాళి

కొత్తగూడెం, జనవరి 19 - ప్రభాతవార్త:



టీబీజీకేఎస్ నాయకురాలు వజ్రమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ సందర్భంగా గురువారం రుద్రంపూర్ నాళ్ల ఏరియా లోని ఆమె నివాసంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, నాయకులు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మురాద్, గోపు కుమారస్వామి, చిలక రాజయ్య, గౌస్, ఎండీ సత్తార్‌పాషా, నటరాజ్, నర్సింగ్, శేఖర్, చెరిపల్లి నాగరాజు, దేవేందర్, సూర్యప్రభ, బేతాళ రాజేష్, శివ, సౌలు శ్రీనివాస్, సదానందం, నర్సింహా, ప్రకాష్, బిల్లా కృష్ణారావులు పాల్గొన్నారు.

## ఖాసీం మెగా ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ఆహార పొట్లాలు పంపిణీ

పాల్వంచ, జనవరి 19 - ప్రభాతవార్త:



మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ పుట్టినరోజు సందర్భంగా ఖాసీం న్యూపాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో పాల్వంచ లక్ష్మీదేవిపల్లిలో ఉన్న సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా యాచకులకు ఆహార పొట్లాలు అందించారు. వరుణ్‌తేజ్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. మస్తాన్ బాషా, సిద్దు, ఇర్ఫాన్, బాలాజీ, బ్రహ్మదేవా, హరీస్, సారయ్య, సందీప్, సాత్విక తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ నియామక పత్రాలు అందజేత

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి19:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పనిచేస్తూ మెడికల్ ఇన్వాలిడేట్ అయిన ఉద్యోగుల కుటుంబాలకు చెందిన ఏడుగురు అభ్యర్థులకు కారుణ్య ఉద్యోగనియామక పత్రాలను ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి చేతులమీదుగా గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, ఏరియా అధికారప్రతినిధి, డీజీఎం(పర్సనల్) సలగల రమేష్, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, టీబీజీకేఎస్ నాయకులు డి.వీరభద్రయ్య, సీనియర్ అసిస్టెంట్ ఏ.ఠాకూర్ పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి19:*



ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు గురువారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కోటకట్ట గ్రామంలో హరిజనవాడలోని బి.నర్సింహారావుకు రూ.36వేలు, బాపణకుంట గ్రామానికి చెందిన వి.నాగలక్ష్మికి రూ.17,500 విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ పట్టణ అధ్యక్షులు అడపా అప్పారావు, సెక్రెటరీ బొలిశెట్టి నవీన్, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, వేముల లక్ష్మయ్య, ఈరెల్లి అచ్చయ్యచౌదరి, గుర్రం సృజన్, పొడుతూరి విక్రమ్, బోశెట్టి రవిప్రసాద్, నూకారపు రమేష్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యను అందుకున్నప్పుడే ఉన్నత శిఖరాలు చేరుకోగలం

**- రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్**

**గుగులోత్ శంకర్ నాయక్**

*కొత్తగూడెం, జనవరి 19 - ప్రభాతవార్త:*



విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరుకోవడానికి చదువే మూలాధారమని, తమ చదువుకు సృజనాత్మకత జోడించి మంచి నాణ్యమైన విద్యను అందుకున్నప్పుడే ఉన్నత శిఖరాలు చేరుకోగలరని రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్ గుగులోత్ శంకర్ నాయక్ అన్నారు. గురువారం పాల్వంచలోని బొల్లోరిగూడెం హైస్కూల్‌లో విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. తల్లిదండ్రులు ఎన్నో కష్టాలకు ఓర్చి చదివిస్తున్నారని, ఇటువంటి పరిస్థితుల్లో పిల్లలు సెల్‌ఫోన్లు లాంటి తాత్కాలిక ఆనందాలకు లొంగకుండా జీవితంలో ఎన్నో ఉన్నత శిఖరాలను అదిరోహించి శాశ్వత ఆనందాన్ని పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజశేఖర్, సమ్మేళిత విద్యా కో ఆర్డినేటర్ సైదులు, ఎంఈవో శ్రీరాంమూర్తి, పాఠశాల హెచ్ఎం ఆదినారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

*భద్రాచలం ప్రభాతవార్త:*

భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య గురువారం భద్రాచలం పట్టణం జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కంటి పరీక్ష శిబిరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కంటి పరీక్షలు చేయు విధానాన్ని స్వయంగా పరిశీలించి చేయించున్నటువంటి లబ్ధిదారులకు కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ పథకాన్ని భద్రాచలం నియోజకవర్గంలోని అన్ని కుటుంబాలు వినియోగించుకోని చికిత్స చేయించుకోవాల్సిందిగా శాసనసభ్యులు కోరారు.



ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ల నరేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి, బలుసు సతీష్‌రెడ్డి, రాసమళ్ళ రాము, మండల స్పెషల్ ఆఫీసర్, డాక్టర్ చైతన్య, కంటి వెలుగు స్పెషల్‌ఆఫీసర్, ఆరోగ్య సిబ్బంది, పంచాయతీరాజ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాకవి వేమన జయంతి వేడుకలు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:*

భద్రాచలం పట్టణంలోని శ్రీ రాఘవ నిలయంలో శ్రీశైలం రెడ్డి సమాఖ్య ఆధ్వర్యంలో ప్రజాకవి వేమన జయంతి వేడుకలు గురువారం వైభవంగా జరిగాయి. అఖిల భారత రెడ్ల సమాఖ్య(శ్రీశైలం) ఆదేశాల మేరకు భద్రాచలం రెడ్డి సత్రంలో చైర్మన్ పిండి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా వేమన చిత్రపటం ముందు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం చేసి కొబ్బరికాయలు కొట్టి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రజా కవి



యోగి వేమన గురించి అయినా రచించిన వేమన శతకంలోని పద్యాల గురించి వివరించారు. రాఘవయ్య, రెడ్డి సమాఖ్య నాయకులు గోపాల్‌రెడ్డి, రాజారెడ్డి, కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, పి.దివాకర్‌రెడ్డి, గాదె మాధవరెడ్డి, జి.వి.రమణారెడ్డి, గౌతమి ఎక్స్‌ప్రెస్ కృష్ణరెడ్డి, బొర్వెల్ రంగారెడ్డి, ఎస్.శంకర్‌రెడ్డి, గుడిపెల్లి రంగారెడ్డి, మధువన్‌రెడ్డి, పలువురు రెడ్డి సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

**-చర్ల పీఎసీఎస్ చైర్మన్**

**పరుచూరి రవికుమార్**

*చర్ల ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కంటి వెలుగు 2వ విడుత కార్యక్రమం చర్ల మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో చర్ల మేజర్ గ్రామపంచాయతీలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని చర్ల పీఏసీఎస్ చైర్మన్ పరుచూరి రవికుమార్ పరిశీలించారు. గురువారం నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు నిర్వహించే ఈ కార్యక్రమనాన్ని 18 సంవత్సరాల వయస్సు పైబడిన అందరూ కంటి



పరీక్షలు చేపించుకోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే ఉచితంగా మందులు, కంటి అద్దాలు తీసుకోవాలని, ఈ కార్యక్రమంలో మన చర్ల మండలంలో గ్రామపంచాయతీల వారీగా జూన్ నెల వరకు నిర్వహించబడునుఅని ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు. అదేవిధంగా చర్ల మేజర్ పంచాయతీలో అధిక జనాభా ఉండటం వల్ల చర్లలోని ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రిలో పనిచేయుచున్న ఆప్తాలమిస్ట్‌ని స్వచ్ఛందంగా కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొనానని పాల్వంచలోని ఎల్.వి.ప్రసాద్ హాస్పిటల్ యాజమాన్యాన్ని కోరారు. చర్ల పిహెచ్‌సీ డాక్టర్ శ్రీధర్, చర్ల మేజర్ గ్రామపంచాయతీ ఈవో కుంచెం కృష్ణ, హెచ్ఈవో పీ.వీ.కృష్ణ, జిల్లా రైతుబంధు సమితి సభ్యురాలు గుమ్మడి నవభారతి, రైతుబంధు సమితి క్లస్టర్ కోఆర్డినేటర్ తోటపల్లి మాధవరావు, ఎస్సీ, బీసీ యూత్, మండల అధ్యక్షులు తోటమల్ల వరప్రసాద్, దొడ్డి సూరిబాబు, కాకి అనిల్, చర్ల మండల అధికార ప్రతినిధి ఇరసవడ్ల రాము, గోరంట్ల వెంకన్న, కాకి నరసింహారావు, కవ్వాల రాము, విస్సారపు రవి తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ సెల్ అధ్యక్షులను నియమించిన జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్

*భద్రాచలం ప్రభాతవార్త :*




భద్రాచలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు భద్రాచల శాసనసభ్యులు పొదెం వీరయ్య ఆదేశానుసారం జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులుగా ఎంఏ నయీమ్‌ని, బూర్గంపహాడ్ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ మహబూబ్‌పాషాని, పట్టణ మైనార్టీ కార్యదర్శిగా షేక్ హుస్సేన్‌ని నియమించారు. ఈ సందర్భంగా ఎన్నిక కాబడిన మైనార్టీ సెల్ నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో మైనార్టీలను గౌరవించదగ్గ పార్టీ ఏదన్నా ఉందంటే అది ఒక్క కాంగ్రెస్ పార్టీ అని, మాపై ఉన్న నమ్మకంతో మాకు ఈ బాధ్యతలు అప్పగించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్యకి, మైనార్టీ సెల్ అధ్యక్షులు మహ్మద్ ఖాన్‌కి కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, టౌన్ మైనార్టీ అధ్యక్షులు ఆరిఫ్, మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బాబాజీ, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరేల రవికుమార్, పినపాక నియోజకవర్గం కన్వీనర్ సంతోష్, కోఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు బలుసు నాగ సతీష్, సరేళ్ళ వెంకటేష్, మహిళా కాంగ్రెస్ నాయకులు పందాల సరిత, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# రామాలయం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి విరాళం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చింతూరు జిల్లాకు చెందిన పీ.డీ రఘురామన్, పీ.ఆర్.లోగేశ్వరి దంపతులు లక్ష రూపాయల విరాళాన్ని సమర్పించారు. గురువారం శ్రీస్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన వీరు దర్శనాంతరం ఈ విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా వేదపండితులు దేవస్థాన ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.



# కంటి వెలుగు దేశానికి ఆదర్శం: మేయర్



ఖమ్మం కార్పొరేషన్, జనవరి 19, ప్రభాతవార్త :
ఖమ్మం కార్పొరేషణ్ పరిధిలో గల 26వ డివిజన్ గాంధీ పార్కు నందు కంటి వెలుగు కార్యక్రమాన్ని నగర మేయర్ పూనుకొల్లు నీరజ, కమిషనర్ ఆదర్శ్ సురభి ప్రారంభించారు. 2వ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని నగర మేయర్ పూలుకొల్లు నీరజ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... కంటి చూపు చాలా ముఖ్యమైనదని ప్రతి పేదవాడికి పూర్తి ఉచితంగా కంటి వైద్య పరీక్షలు చేసి కళ్ళద్దాలు ఉచితంగా పంపినీ చేసి కార్యక్రమాన్ని చేపట్టిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 2వ విడత కార్యక్రమాన్ని చేపట్టడం హర్షనీయం, జాతీయ స్దాయిలోనే ఇప్పటికే కంటి వెలుగు కార్యక్రమానికి గుర్తింపు ఇచ్చింది. అన్ని డివిజన్‌లోని ప్రాంతాల్లో పనిచేస్తున్న అధికారులు వైద్య సిబ్బంది కంటి వెలుగు కార్యక్రమం లక్ష్య సాధన దిశగా ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని కళ్ళద్లాఉ అందేలా చూడాలన్నారు. అనంతరం వెజ్ అండ్ నాన్ వెజ్ సమీకృత మార్కెట్ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఉప మేయర్ ఫాతీమా జోహార్ ముక్తార్, అడిషనల్ డీఎం అండ్ హెచ్‌వో రాంబాబు, డీఈ స్వరూపరాణి, నవ్యజ్యోతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ బహిరంగ సభ విజయంతం పట్ల హర్షం



ఖమ్మం కార్పొరేషన్, జనవరి 19, ప్రభాతవార్త :
బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌ని బీఆర్ఎస్ యువజన విభగం జిల్లా అధ్యక్షులు చింతనిప్పు కృష్ణచైతన్య గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా నలుగురు ముఖ్యమంత్రులతో, చరిత్రలో నిలిచిపోయే విధంగా ఖమ్మోం గుమ్మాన బీఆర్ఎస్ బహిరంగ సభ విజయవంతమైంది. ముఖ్యమంత్రి కేసీఆర్ దిశా నిర్దేశం ప్రకారం బహిరంగ సభ ఇన్‌చార్జ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరాస్‌రావు, రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు మంత్రివర్యులు పువ్వాడ అజయ్‌కుమార్ సూచనలు, సలహాల మేరకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు నియోజకవర్గ శాసన సభ్యులు, ఇన్‌చార్జ్‌లు సమన్వయ పరుస్తూ, బహిరంగ సభ విజయవంతం చేసిన జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్‌ని యువజన అధ్యక్షులు చింతనిప్పు కృష్ణ చైతన్య, స్దానిక జిల్లా పార్టీ కార్యాలయంలో పూలబోకేలు అందించి, శాలువాతో సత్కరించి అభినందనలు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్లు బచ్చు విజయ్‌కుమార్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఆర్‌జెసీ కృష్ణ, యువజన విభాగం ఖమ్మం నగర ఉపాద్యక్షులు బలుసు మురళీకృష్ణ, బీఆర్ఎస్ నగర పార్టీ అద్యక్షులు పగడాల నాగరాజు, కమర్తపు మురళి, బెల్లం వేణు తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకొండి

**-దుమ్ముగూడెం మండలంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రజాప్రతినిధులు, అధికారులు**



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ రేసులక్ష్మి, దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో చంద్రమౌళిలు అన్నారు. మండల పరిధిలోని పర్ణశాల పీహెచ్‌సీలో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రేసులక్ష్మి మాట్లాడుతూ .. ఎంతో మంది ప్రజలు కంటి సమస్యలతో బాధపడుతున్నారని, వారికి కంటి వెలుగులు అందించేందుకు ముఖ్యమంత్రి కేసిఆర్ ముందు చూపుతో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని, ఈ కార్యక్రమం భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభించబడిందని, ప్రతి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసిందని ఆమె అన్నారు. గ్రామాలలో ఉన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలకు అవగాహన కలిగించి కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రజలను, కంటి పరీక్ష కేంద్రాల వద్దకు వచ్చేలా అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. ఈ కంటి పరీక్షలు నిర్వహించిన అనంతరం అవసరమైన వారికి కళ్లజోడ్లతో పాటు శస్త్ర చికిత్సలు కూడా ప్రభుత్వం నిర్వహిస్తుందని ఆమె తెలిపారు. పర్ణశాల పీహెచ్‌సీలో 123 మంది కంటి పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కారం జయమ్మ, ఉపసర్పంచ్ ఉమేష్, ఎంపీటీసీ తెల్లం భీమరాజు, కంటి వెలుగు నోడల్ అధికారి డా.సులోచన, డా.రేణుకారెడ్డి, డా.శ్రీకాంత్, పీహెచ్‌సీ వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



**-దుమ్ముగూడెం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో**

రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.బాలాజీనాయక్ ఆధ్వర్యంలో కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలలో కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ చంద్రశేఖర్, ఎంపీవో ముత్యాలరావులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 126 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 53 మందికి కళ్ళజోడ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం పీహెచ్‌సీ రెండవ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి, ఐసీడీఎస్ సీడీపీవో, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.




# సీఎం కేసీఆర్‌కు జర్నలిస్టుల కృతజ్ఞతలు

**ఇళ్ళ స్దలాలు కేటాయింపు పట్ల**

**ఆకుతోట ఆదినారాయణ హర్షం**

ఖమ్మం, జనవరి 19, ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జర్నలిస్టులకు ఇండ్ల స్దలాలు కేటాయిస్తామని ఖమ్మం భారీ బహిరంగ సభలో ప్రకటించడం పట్ల తెలంగాణ యూనియన్ ఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజెఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రదాన కార్యదర్శి చిర్రా రవి, ఎటక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ, రజనీకాంత్‌లు గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. జర్నలిస్టులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి నెల రోజుల్లోనే ప్రభుత్వం స్దలం ఉంటే ప్రభుత్వం స్దలంలోనే, లేకుంటే ప్రైవేట్ భూమిని సేకరించి జర్నలిస్టులకు ఇళ్ళ స్దలాలు అందివ్వాలని ఆర్దిక శాఖ మంత్రి తన్నీరు హారీష్‌రావుకు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌లకు సీఎం ఆదేశించడం అభినందనీయమని వారుపేర్కొన్నారు. ఇటీవల ఖమ్మం ఉమ్మడి జిల్లాల టీయుడబ్ల్యుజె (టీజెఎఫ్) మహాసభ ఎస్ఆర్ గార్డెన్‌లో జరిగాయని, ఈ మహాసభలో రాష్ట్ర రవణా శాఖ మంత్రి పువ్వాడ జఅయ్‌కుమార్ స్పష్టమైన హామీ ఇచ్చారని, జర్నలిస్టుల చిరకాల స్వప్నం ఇండ్ల స్దలాల సమస్యను పరిష్కరిస్తారని, ముందుగా ఖమ్మం నుంచి ప్రారంభించి మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ చేతుల మీదుగా జర్నలిస్టులకు పట్టాలు పంపిణీ చేయించి రోల్ మెడల్‌గా నిలుస్తానని హామీ ఇవ్వటం జరిగిందన్నారు. మంత్రి అజయ్ కుమార్ ఇచ్చిన హామీకి అనుగుణంగా ముఖ్యమంత్రితో మాట్లాడి సీఎం చేత కూడా భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి స్పష్టమైన హామీ ఇస్తూ సహచర మంత్రులకు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ నెల రోజుల్లోనే ఇళ్ళ స్దలాలు పంపిణీ చేయాలని ఆదేశాలు ఇవ్వడం సంతోషదాయకమన్నారు. జర్నలిస్టుల పక్షాన తమ యూనియన్ నిలబడి, దశలమారి ఆందోళనల, విజ్ఞప్తుల ఫలితంగా జర్నలిస్టుల కల నెరవేరబోతుందని వారు హర్షం వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ఇండ్ల స్దలాలు కేటాయిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇవ్వడం పట్ల సీఎం కేసీఆర్‌కు జర్నలిస్టుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

# కంటివెలుగు కార్యక్రమం ప్రారంభం

**-ప్రారంభించిన జడ్పీటీసీ శ్రీలత, మార్కెట్ కమిటీ చైర్మన్**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త ::
బూర్గంపహాడ్ మండల పరిధిలోని లక్ష్మీపురం, అంజనాపురం గ్రామపంచాయతీ పరిధిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని లక్ష్మీపురం స్థానిక సర్పంచ్ సోంపాక నాగమణి, జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత సంయుక్తంగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదేవిధంగా అంజనాపురం గ్రామపంచాయతీ పరిధిలో స్థానిక సర్పంచ్ భూక్యా భారతి, మార్కెట్ కమిటీ చైర్మన్ పొడియం ముత్యాలమ్మ చేతులమీదుగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ, మార్కెట్ కమిటీ చైర్మన్, సర్పంచ్‌లు మాట్లాడుతూ .. ప్రజలందరూ 18 సంవత్సరాలపైబడిన వారందరూ తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని, కళ్ళఅద్దాలు అవసరమైన వారు తప్పనిసరిగా చూపించుకోవాలని, అన్ని రకాల ఆరోగ్య సమస్యలు దగ్గరలోని వైద్యులతో చికిత్స పొందాలని కోరారు. ఈ నెల 19 నుండి 30 వరకు ఈ గ్రామపంచాయతీ పరిధిలో క్యాంపు జరుగునని, కావున ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డా.పీ.స్పందన, తహసిల్దార్, ఎంపీడీవో, ఎంపీవో, ఐసీడీఎస్, వైద్యసిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## దివ్యాంగులకు ఆర్టీసీ బస్‌పాసులు

కరకగూడెం,ప్రభాతవార్త:



దివ్యాంగులకు రాయితీపై బస్‌పాస్‌లు ఇవ్వనున్నట్లు కరకగూడెం సర్పంచ్ ఊకే రామనాథం గురువారం తెలిపారు. దివ్యాంగుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆర్టీసీ రాయితీపై బస్‌పాస్ సౌకర్యం కల్పిస్తోందని. వివిధ రకాల వైకల్యాల ఆధారంగా దరఖాస్తు చేసుకున్నవారిలో అర్హులకు 50 శాతం రాయితీతో బస్‌పాస్‌లు అందిస్తోంది. ఈ నెల 21 తేదీన ఉదయం 10. గంటలకు కరకగూడెం గ్రామపంచాయితీ కార్యాలయంలో మణుగూరు డిపో మేనేజర్ తేజవత్ స్వామి లబ్దిదారులకు బస్‌పాస్‌లు మంజూర్ చేయనున్నాట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ

అశ్వాపురం,జనవరి19,ప్రభాతవార్త.



రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవవిడత కంటివెలుగు కార్యక్రమాన్ని గురువారం మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఎంపీపీ ముత్తినేని సుజాత ప్రారంభించి ముందుగా ఆమె కంటి పరీక్ష చేయించుకున్నారు. కంటివెలుగు కార్యక్రమంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని వైద్యసిబ్బందికి తెలిపారు. వైస్‌ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, ఎంపీటీసీ తుళ్ళూరి గంగాభవాని, మండల పరిషత్ కో ఆప్షన్‌మెంబర్ ఎస్‌కే ఖదీర్, అశ్వాపురం, తురుములగూడెం సర్పంచులు బానోత్ శారద, ఇస్లావత్ కమల, తహశీల్దార్ వి సురేష్‌కుమార్, ఎంపీడీఓ వరప్రసాద్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

అశ్వాపురం,జనవరి19,ప్రభాతవార్త.

ముఖ్యమంత్రి సహాయనిధి నుండి లబ్దిదారులకు మంజూరైన చెక్కులను గురువారం బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ పంపిణీచేశారు. జగ్గారంకు చెందిన భీమనపల్లి శిరీషకు 16వేలు, సున్నం తిరుపతమ్మకు 14500రూపాయల చెక్కులను లబ్దిదారుల ఇండ్లకు వెళ్ళి అందజేశారు. వైస్‌ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, మీార్‌ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, జగ్గారం సర్పంచ్ సున్నం రాంబాబు, మొండికుంట ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్, యువజన అధ్యక్షులు గద్దల రామకృష్ణ, కళ్ళెం ఇంద్రారెడ్డి, పగడాల వెంకటరెడ్డి, కంసాని సత్యనారాయణ, జావెద్, ఎల్లావుల ప్రీను, గుండా నర్సింహారావు, కన్నెబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**- మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి19:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఈ నెల 26న గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఆయన గురువారం స్థానిక జీఎం కార్యాలయం నందు గణతంత్ర దినోత్సవ ఏర్పట్లపై ఏరియా అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించి మాట్లాడారు. పీవీకాలనీ భద్రాద్రి స్టేడియం నందు వేడుకల నిర్వహణ కొరకు అవసరమైన అన్నిరకాల పనులు సకాలంలో పూర్తిచేయాలన్నారు. జాతీయపతాక ఆవిష్కరణ, ఉత్తమ ఉద్యోగుల సన్మాన కార్యక్రమంతో పాటు స్థానిక విద్యాసంస్థల విద్యార్థుల సాంస్కృక ప్రదర్శనలు తిలకించేందుకు అధికసంఖ్యలో సింగరేణీయులు, వారి కుటుంబసభ్యులు, పట్టణ ప్రముఖులు హాజరవుతారని వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్నిసౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏజీఎం లు జి.నాగేశ్వర రావు, డి.వెంకటేశ్వర్లు, ఎం.నర్సిరెడ్డి, డీజీఎంలు కె.వెంకట్రావు, సలగల రమేష్, డాక్టర్ శేషగిరిరావు, సెక్యూరిటీ ఆఫీసర్ అబ్దుల్ షబ్బీరుద్దీన్, పర్సనల్ అధికారులు సింగు శ్రీనివాస్, వి.రామేశ్వరరావు, పీ.బీ.అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా ఇంజినీర్ ఫిజిరాల్డ్‌కు ఘనసన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి19:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఇంజినీర్ ఫిజిరాల్డ్ బదిలీపై కొత్తగూడెం ఏరియా కార్పొరేట్ కార్యాలయానికి వెళుతున్న సందర్భంగా గురువారం స్థానిక జీఎం కార్యాలయంలో ఏరియా అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి, ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏజీఎంలు జి.నాగేశ్వరరావు, డి.వెంకటేశ్వర్లు, ఎం.నర్సిరెడ్డి, పీకేఓసీ పీవో లక్ష్మీపతిగౌడ్, మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, ఏరియా అధికారులు రాముడు, వెంకటరమణ, ఎస్.రమేష్, సురేష్, రవీందర్, కిషోర్‌కుమార్, అనురాధ పాల్గొన్నారు.

## ఘనంగా అణుశక్తి ఉద్యోగుల జాతీయ సమాఖ్య ఆవిర్భావ దినోత్సవం

అశ్వాపురం,జనవరి19,ప్రభాతవార్త.



అణుశక్తి ఉద్యోగుల జాతీయ సమాఖ్య 25వ ఆవిర్భావ దినోత్సవం గురువారం భారజల కర్మాగారంలో ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమాఖ్య జెండాను ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు పాధ్య కేశవరావు ఆవిష్కరించారు. అనంతరం ఉపాధ్యక్షుడు ఎం వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో పాధ్య మాట్లాడుతూ ఉద్యోగ హక్కులను కాపాడుతూ, న్యాయమైన సమస్యల పరిష్కారంకొరకు ఎంప్లాయిస్ అసోసియేషన్ జాతీయ సమైక్యతో కలసి ముందుకు సాగుతుందని తెలిపారు. ముఖ్య అతిధిగా హాజరైన ఫెడరేషన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు గడ్డం రమేష్ మాట్లాడుతూ 1977నుండి అణుశక్తి విభాగంలో జరుగుతున్న కార్మిక ఉద్యమాల గురించి తద్వారా ఆవిర్భవించిన జాతీయ సమాఖ్య గురించి వివరించారు. దేశ వ్యాప్తంగావున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు బి సీతారాములు, నాయకులు రాజేందర్, కీర్తి శ్రీనివాస్, బాల మరియు సూపర్‌వైజర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రాజు, నాయకులు రాజేశం, మోహన్‌బాబు, జైసన్, వేణుగోపాల్, పోతురాజు శ్రీనివాసరావు, కూరపాటి శ్రీనివాసరావు, జక్కుల రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## అన్నివర్గాల సంక్షేమానికి సరికొత్త పథకాలు

**- మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి19:



అన్నివర్గాల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం సరికొత్త పథకాలను ప్రవేశపెట్టి అమలుచేస్తుందని మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలం దమ్మక్కపేట గ్రామంలో 2వ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ప్రతిఒక్కరు కంటిపరీక్షలు చేయించుకోవాలన్నారు. ఇప్పటికే ప్రభుత్వం తొలివిడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిందని, 2వ విడత కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కారం విజయకుమారి, స్పెషల్ ఆఫీసర్ రమాదేవి, ఎంపీడీవో వీరబాబు, రైతుసమన్వయసమితి అధ్యక్షులు రామస్వామి వెంకటరెడ్డి, సర్పంచ్ కుర్సం రాంబాబు, ప్రజప్రతినిధులు, బీఆర్‌ఎస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీని ఆదరించండి

**- మణుగూరు డిపోమేనేజర్ స్వామి**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి19:



ప్రజలు ఆర్టీసీని ఆదరించాలని మణుగూరు డిపోమేనేజర్ స్వామి అన్నారు. ఆయన గురువారం మండలంలోని దమ్మక్కపేట గ్రామంలో ప్రజల వద్దకు ఆర్టీసీ అనే కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఆర్టీసీ సంస్థ వివిధ వర్గాలవారికి రాయితీపై బస్‌పాసులు అందజేస్తుందన్నారు. అర్హులైనవారు రాయితీలను వినియోగించుకొని ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేయాలన్నారు. ఎంపీడీవో కే.వీరబాబు, మణుగూరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, డీఐ పీవీరెడ్డి, రామానుజవరం, సాంబాయిగూడెం ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బొల్లు రవి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న జడ్పీటీసీ శ్రీలత

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండల యువజన నాయకుడు, సొసైటీ డైరెక్టర్ బొల్లు రవి జన్మదిన వేడుకల్లో స్థానిక జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ .. బొల్లు రవి అష్టైశ్వర్యాలతో ప్రజాసేవలో నిమగ్నమై ప్రజలకు సేవ చేయాలని, భవిష్యత్తులో ఒక మంచి నాయకుడిగా ఎదగాలని కోరుకుంటున్నానని అన్నారు. డేగల రాజుయాదవ్, బిఆర్‌ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు గోనెల నాని, బిఆర్‌ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ సోహెల్‌పాషా, మాజీ ఎంపీటీసీ జక్కం సర్వేశ్వరరావు, బొల్లు రవి మిత్రబృందం పాల్గొన్నారు.

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**టేకులపల్లి, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అంధత్వాన్ని నిర్మూలించడానికి ప్రవేశపెట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు అభిప్రాయపడ్డారు. గురువారం సులానగర్, ముత్యాలంపాడు క్రాస్‌రోడ్డు పంచాయతీలలో స్థానిక ప్రజా ప్రతినిధులు,మండల ఉన్నతాధికారుల సమక్షంలో ప్రారంభించారు. ప్రధానంగా ప్రజలలో అంధత్వాన్ని దూరం చేయడానికి ఉద్దేశించిన కార్యక్రమం మండలంలోని 36 పంచాయతీ కేంద్రాలలో రెండు టీములుగా పనిచేస్తూ ఆయా పంచాయతీల పరిధిలోని గ్రామాల్లోని 18 సంవత్సరాలు వయస్సు దాటిన వారందరికీ కంటి పరీక్షలు చేసి వెంటనే కళ్ల అద్దాలు పంపిణీ, అవసరమైన వారికి మందులు పంపిణీ చేయడం





జరుగుతుందని కంటి పరీక్షల నిర్వహణ కేంద్రము అడ్రస్సు,సమయము తెలియజేస్తూ రెండు రోజుల ముందుగా ప్రతి లబ్ధిదారునికి ఆహ్వానం అందిన లబ్ధిదారుడు ఇచ్చిన సమయం ప్రకారం మాత్రమే కంటి పరీక్షా కేంద్రానికి రావాలని మండల వైద్యాధికారి దినేష్ కోరారు. కంటి వెలుగు స్పెషల్ అధికారి వేల్పుల విజేత కంటి వెలుగు కార్యక్రమం జరుగుతున్న తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఉండేటి ప్రసాద్, స్థానిక సర్పంచ్‌లు మాలోత్ సురేందర్‌నాయక్, అజ్మీర బుజ్జి,ఉండేటి బసవయ్య,చేతుల భద్రయ్య,మౌలానా, రెవెన్యూ అధికారి కె.వి శ్రీనివాసరావు, ఎంపీడీవో డి.బాలరాజు, ఎంపీవో లక్ష్మీగణేష్‌గాంధీ, పంచాయతీ కార్యదర్శులు శ్వేత,పవిత్ర, కంటి వెలుగు వైద్యాధికారులు శ్రావణి,పావని, సనత్‌కుమార్,ఫాతిమా, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ సీత, పబ్లిక్ హెల్త్ నర్స్ సత్యవతి, సూపర్‌వైజర్లు, దివ్య, సతీష్, వైద్యసిబ్బంది, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి గిరిజన ఉద్యోగుల కాలమాని ఆవిష్కరణ

**టేకులపల్లి,ప్రభాతవార్త:** సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన సంవత్సర కాలమాని కోయగూడెం పలువురు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణిలో 2013 సంవత్సరం నుండి ఎస్టీ బ్యాక్‌లాగ్ ఖాళీగా ఉన్న 665 పోస్టులను, పిడిఎఫ్ 350 ఉద్యోగాలు భర్తీ చేయడం జరిగిందన్నారు. సింగరేణి పరిసర ప్రాంతంలో ఉన్నటువంటి గిరిజన యువతకు నూతనంగా ఉద్యోగాలు కల్పించడంలో తెలంగాణ రాష్ట్రంలోనే సింగరేణి సంస్థ నెంబర్‌వన్‌గా నిలిచిందన్నారు.



ఉద్యోగాల భర్తీకి సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం సెంట్రల్ కమిటి సభ్యులు కూడా ఎనలేని కృషిని చేశారని, సింగరేణి పరిసర ప్రాంతంలో ఉన్నటువంటి గిరిజనులకు సేవ కార్యక్రమంలో ముందుండాలని అన్నారు. ఈ సందర్భంగా సింగరేణిలో పనిచేస్తున్న గిరిజన ఉద్యోగులకు ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఇల్లందు ఏరియా ఆఫీసర్ ఉండేటి బ్రహ్మం, బ్రాంచి సెక్రటరి హరిసింగ్,గని మేనేజర్ సౌరబ్ సుమన్,గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు,వైస్ ప్రసిడెంట్ దశరథ్,రామారావు, జనరల్ షిఫ్ట్ ఇంచార్జి రవి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆశోక్, టీబీజీకెఎస్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరి రాజు, బ్రాంచి సెక్రటరి వెంకటేశ్వర్లు, ఫీట్ సెక్రటరి రాకం అశోక్, ఏఐటీసి ఫీట్ సెక్రటరి నజీర్ , కృష్ణ, కెవోసి సెక్రటరి రామునాయక్, బాలాజీ, అనిల్, శంకర్, రామకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెం.22 ప్రకారం వేతనాలు చెల్లించాలి

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** కాంట్రాక్టు కార్మికులకు జీవో నెం.22 ప్రకారం వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి దేవరకొండ శంకర్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఏర్పాటైన ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో పనిచేస్తున్న పర్మినెంట్ కార్మికులకు చెల్లిస్తున్న విధంగా కాంట్రాక్టు కార్మికులకు సైతం సమానంగా వేతనాలు చెల్లించాలన్నారు. సంస్థ లాభాల్లో కీలక భూమిక పోషిస్తున్న కాంట్రాక్టు కార్మికులకు చాలీ చాలని వేతనాలను అందిస్తూ శ్రమదోపిడికి




గురిచేస్తున్నారని ఫలితంగా ఆర్థికంగా, మానసికంగా కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు వేతనాలు చెల్లించాలని సెప్టెంబరులో సమ్మె బాటపట్టారని, అంతే కాకుండా సమస్యలతో కూడిన లేఖను ప్రభుత్వానికి, యాజమాన్యానికి పంపించామన్నారు. యాజమాన్యం, ప్రభుత్వం మాత్రం నేటి వరకు కార్మికుల సమస్యలపై నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటం సరైందికాదన్నారు. జీవో నెం.22 ప్రకారం కార్మికులకు వెంటనే వేతనాలను చెల్లించాలని లేని పక్షంలో ఆందోళనలను తీవ్రతరం చేస్తామన్నారు. కార్మికులు చెమటోడ్చి సంస్థకు లాభాలను గడించిపెడుతుంటే యాజమాన్యం, ప్రభుత్వం మాత్రం కార్మికులను చిన్నచూపు చూస్తుందన్నారు. వెంటనే స్పందించి కార్మికులకు జీవో నెం.22 ప్రకారం వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డివిజన్ కార్యదర్శి ఎండీ.నజీర్ అహ్మద్, డివిజన్ అధ్యక్షులు మోజెస్, నాయకులు బైరవేని సదానందం, గిగ్గిల్ల కృష్ణ, ఆలెం రాఘవేంద్రరావు, కృష్ణ, రవిశంకర్; సుమన్, కనకతార, ఐలమ్మ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలి

**కామేపల్లి, జనవరి 19 (ప్రభాతవార్త):** ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలను చేయించుకొని ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న మందులను, కంటి అద్దాలను వినియోగించుకోవాలని ఎంపీపీ బానోతు సునీతారాందాస్, జడ్పీటీసీ బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్ నాయక్, మండల స్పెషల్ ఆఫీసర్ జి.రవిబాబు, ఎంపీడీవో పీవీఎస్ఎన్ గుప్తా, ఎంపీవో జీవీఎస్, సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ, సొసైటీ చైర్మన్ తీర్దాల చిదంబరరావు, డాక్టర్ నెల్లూరి చందన, మండల ఆరోగ్య విస్తరణ అధికారి బానోత్ దూప్‌సింగ్ కోరారు.కామేపల్లి మండలం ముచ్చర్ల ప్రభుత్వ ఆరోగ్య ఉప కేంద్రంలో 2వ.విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం లాంఛనంగా ప్రారంభించారు.నేత్ర వైద్య సహాయకురాలు సంపూర్ణ, పల్లె దవాఖాన వైద్యులు షేక్ ఉస్మాన్, వైద్య సిబ్బంది కంటి పరీక్షలు చేశారు.అవసరమైన వారికి వైద్యుల సూచన మేరకు కంటి అద్దాలను కూడా అందజేశారు. స్వయంగా కంటి పరీక్షలను చేయించుకొని శిబిరాన్ని ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ...అన్ని ఇంద్రియాల్లో నయనం ప్రధానమైనవన్నారు.కంటి పరీక్షలు చేయించుకొని అంధత్వం భారీ నుంచి ప్రజలు రక్షణ పొందాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అంధత్వాన్ని తరిమేద్దాం..అందరికీ వెలుగులు అందిద్దామని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయితీ కార్యదర్శి బి.రవికుమార్, ఏఎన్ఎం లు చంద్రిక, ప్రమీలరాణి, ఎస్.రమాదేవి, హెల్త్ అసిస్టెంట్లు శ్రీనివాసరావు, జి.తిరుమలయ్య, ఆశా కార్యకర్తలు, మూడు మహేందర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎం.పార్వతి, కోల్లా వెంకటేశ్వర్లు, జాన్ ఎబినేజర్,డి.ప్రభుదాస్, ప్రముఖ సామాజికవేత్త చిలుముల రమేష్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండల పరిధిలోని బర్లగూడెం గ్రామంలో కూడా కంటి వెలుగు శిబిరం నిర్వహించారు.శిబిరంలో పాల్గొన్న వారికి పరీక్షలు చేసి కళ్ళజోళ్ళని అందజేశారు.




## తారాసింగ్ మృతికి ఘననివాళి



**టేకులపల్లి, ప్రభాతవార్త:** ఇటీవల టేకులపల్లి మండలంలోని చింతలంక గ్రామంలో ఎస్జీటిగా పనిచేస్తున్న లావుడ్యా తారాసింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి యుటిఎఫ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నివాళులర్పించారు. ఆనంతరం ఆ సంఘం ఆధ్వర్యంలో సంతాప సభ మండల అధ్యక్షురాలు మంగతాయ అధ్యక్షతన జరిగిన సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజు మాట్లాడారు. పుట్టిన వారు ప్రతి ఒక్కరు మరణించక తప్పదని కాక పోతే సమయం కాలము తేడా అన్నారు. సంఘ సభ్యుడుగా తారాసింగ్ అనేక సేవలు అందించారని కొనియాడారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కిషోర్‌సింగ్, వరలక్ష్మి, హతిరాం, తావుర్యా, మండల శాఖ నరసింహారావు, మంగతాయి, బాలునాయక్, రాంచందర్, కృష్ణ, జానకి, మాన్సింగ్ , కె.వి తదితరులు పాల్గొన్నారు.

## భాషా పండితులకు పదోన్నతులు ఇవ్వాలి

**టేకులపల్లి,ప్రభాతవార్త:** భాషా పండిట్,పీఈటీలకు పదోతన్నతులు ఇవ్వాలని రాష్ట్రీయ ఉపాధ్యా పండిత పరిషత్ జిల్లా ఉపాధ్యాక్షులు లావుడ్యా రవికుమార్ చౌహాన్ గురువారం అన్నారు. భాషా పండితులు, పీఈటీలకు దశాబ్దాల నుండి పదోతన్నతులకు నోచుకోవడం లేదని, 2017లో ప్రపంచ తెలుగు మహాసభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి భాషా పండిట్ల 8630 పోస్టులను అప్‌గ్రేడ్ చేయుటకు హామి ఇచ్చారని కానీ ఇప్పటికి సవంత్సరాలు గడుస్తున్న ఇప్పటి వరకు అప్‌గ్రేడ్ కాలేదని అన్నారు. 2009,2015లో విద్యాశాఖలో పదోన్నతులు కల్పించారు.కానీ భాషా పండితులకు నిరాశను మిగిల్చారని ఏదో ఒక అడ్డంకులతో కోర్టు కేసు వేసి భాషా పండిట్లకు పదోన్నతులు లేకుండా చేశారని అన్నారు.రేపు జరగబోయే పదోన్నతుల్లో భాషా పండితుల 960 ఖాళీలు ఉన్న పోస్టును పదోన్నతులు చేపడతామని విద్యాశాఖ ప్రకటించిందని అన్నారు. భాషా పండిట్లు, పీఈటిల కోర్టు కేసును ఖాళీ చేయించి రాబోయే పదోన్నతుల షెడ్యూల్లో పండిట్లు పీ ఈటిల షెడ్యూల్‌ని విడుదల చేయాలని కోరారు. ఏజెన్సీలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఏ హెచ్ ఆర్‌ఏ , ఎస్‌సిఏల జీవోలను వెంటనే విడుదల చేసి వాటి బకాయిలను మంజూరు చేయాలని విద్యావ్యవస్థలో ఉన్న అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని కోరారు. కార్యక్రమంలో భాషా పండిట్లు భద్రునాయక్, శ్రీనివాసరావు, మోహన్,హుస్సేన్ ,రవి తదితరులు పాల్గొన్నారు.

## దర్గాలో ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు

**టేకులపల్లి,ప్రభాతవార్త:** మండలంలోని మూడు రోజుల పాటు జరిగే దర్గా ఉర్సు షరీఫ్ ఉత్సవాల కార్యక్రమంలో ఇల్లందు శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియ హరిసింగ్ దంపతులు ముఖ్య అతిధిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉర్సు ఉత్సవాల కమిటి సభ్యులను మూడు రోజుల ప్రత్యేక విశిష్టతలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జానీ, షకిల్, ఆశిల్, కాజా, తాజు, స్వామి, శ్రీనుస్వామి తదితరులు పాల్గొన్నారు.





# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి:ఎమ్మెల్యే





దమ్మపేట, జనవరి 19 (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా 2వ దఫా ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రం దమ్మపేటలో గల సెయింట్ మేరీస్ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన 2వ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే మెచ్చా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమంలో ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అవసరమైన వారికి ఉచితంగా కళ్ళద్దాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇదిలా ఉండగా తొలిరోజు 157 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 8మందిని ఆపరేషన్‌కు రిఫర్ చేయడం జరిగిందని 27 మందికి కళ్ళ అద్దాలు తెప్పించుటకు ఏర్పాట్లు చేసినట్లు ఆరోగ్యశాఖ తెలిపింది. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు, ఎంపిపి సోయం ప్రసాద్, తహశీల్దార్ స్వామి, ఎంపిడిఓ చంద్రశేఖర్, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, సర్పంచ్ ఉయ్యాల చిన్నవెంకటేశ్వరావు, ఉప సర్పంచ్ దారా యుగంధర్, యార్లగడ్డ బాబు, చిన్నంశెట్టి సత్యనారాయణ, అబు ్దల్‌జిన్నా, పగడాల రాంబాబు, పుల్లారావు, పానుగంటి చిట్టిబాబు, నాగయ్య, బండ్ల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.




## వీరభద్రానికి ఆలయ ప్రతిష్ఠ వేడుక ఆహ్వానం



దమ్మపేట, జనవరి 19 (ప్రభాతవార్త): వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షులు సోయం వీరభద్రంకు గట్టుగూడెం ఆలయ కమిటీ ప్రతిష్ఠ వేడుక ఆహ్వాన పత్రికను అందజేసింది. మండల పరిధిలోని కొమ్ముగూడెంలో సోయంను కలుసుకున్న కమిటీ సభ్యులు గట్టుగూడెంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామాంజనేయ ధ్వజ ప్రతిష్ఠ మహోత్సవం ఈనెల 26 జరగనున్న నేపథ్యంలో ఆహ్వాన పత్రికను వీరభద్రంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కీసరి వెంకటేష్, కొర్రి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పేటలో తొలిరోజు 341 మందికి కంటి పరీక్షలు





అశ్వారావుపేట రూరల్, (ప్రభాతవార్త): నేత్ర సమస్యలు లేకుండా చేసేందుకు గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమం గురువారం మండలంలో ప్రారంభమైంది. మండల కేంద్రం అశ్వారావుపేటలోని రైతువేదికతోపాటు మండలంలోని గుమ్మడవల్లి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పేరాయిగూడెంలో ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమంను ప్రారంభించారు. మండలంలోని గుమ్మడవల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి 2వ దఫా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కంటి సమస్యలు లేకుండా ఉండేందుకు గాను అన్ని ప్రాంతాల ప్రజలకు ఎటువంటి ఖర్చులు లేకుండా ఉచితంగా కంటి పరీక్షలు చేసి కళ్ళజోళ్ళు, ఆపరేషన్‌లు చేయిస్తుందని వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కాగా అశ్వారావుపేటలో వైద్యాధికారిని డాక్టర్ మాధురి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో 141 మందికి, పేరాయిగూడెంలో డాక్టర్ నిలిమ ఆధ్వర్యంలో జరిగిన శిబిరంలో 126 మందికి, గుమ్మడవల్లిలో డాక్టర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కంటి వెలుగు శిబిరంలో 74 మందికి కంటి పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో మానటరింగ్ అధికారులు డాక్టర్ రామ్‌దాస్, మధులిక, సిబ్బంది నరేంద్ర, ఇమ్రాన్, ఆరోగ్య పర్యవేక్షకులు రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన రాష్ట్ర విద్యుత్ చైర్మన్



అశ్వారావుపేట రూరల్, జనవరి 19 (ప్రభాతవార్త): మండల పరిధిలోని వేదాంతపురం గ్రామ పంచాయతీలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ రెగ్యులారిటీ కమిషన్ చైర్మన్ తన్నీరు శ్రీరంగారావు గురువారం పర్యటించారు. పంచాయతీ పరిధిలోని తిమ్మాపురం, కొత్త గంగారం గ్రామాలలో నూతన విద్యుత్ సరఫరా ఇటీవల కల్పించిన నేపథ్యంలో ఆయా గ్రామాల్లో పర్యటించిన ఆయన గృహ సముదాయాల్లో ఏర్పాటు చేసిన మీటర్‌లను పరిశీలించారు. ఈ క్రమంలో గ్రామంలో 25 సంవత్సరాల తరువాత విద్యుత్ ఏర్పాటు చేయడం పట్ల, యుద్ధప్రాతిపదికన రెండు గ్రామాల్లో పనులు చేపట్టిన నేపథ్యంలో గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తూ విద్యుత్‌శాఖ అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోమిని శివశంకర్ ప్రసాద్, విద్యుత్‌శాఖ ఎస్ఇ డి రమేష్, డిఇ పి విజయ్‌కుమార్, ఎడి బి వెంకటేశ్వర్లు, ఎఇలు మహేష్, సంతోష్‌కుమార్, వెంకటేశ్వర్లు, శివశంకర్, ఎల్ఐ జి వెంకటేశ్వర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రామన్నగూడెం ప్రధాన రహదారిపై బైఠాయించి వాసుల నిరసన



అశ్వారావుపేట రూరల్, జనవరి 19 (ప్రభాతవార్త): మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామ పంచాయతీ వాసులు పంచాయతీ నెలకొన్న పలు సమస్యల పరిష్కారంలో అధికారుల, నాయకుల వివక్షతకు వ్యతిరేకంగా గురువారం నిరసన చేపట్టారు. ఈ నేపథ్యంలో గ్రామంలో ప్రధాన రహదారిపై మహిళలు, యువత బైఠాయించి ధర్నా నిర్వహించారు. తమ గ్రామానికి కలెక్టర్ సారు రావాలని మా సమస్యలను వినాలని, పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈక్రమంలో వారు మాట్లాడుతూ రామన్నగూడెం పంచాయతీలో రెవెన్యూ భూములను వెంటనే అప్పగించాలని, వెంకమ్మ చెరువు వరద కాలువ నష్ట పరిహారంను వెంటనే ఇవ్వాలని, జాయింట్ సర్వే అని చెప్పి ఎంజాయ్‌మెంట్ సర్వే కోసం టీం పంపించి తప్పుడు రిపోర్టు ఇస్తున్న అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని, రామన్నగూడెం గ్రామ పంచాయతీకి కార్యాలయ భవనం మంజూరి చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు మా సమస్యలు పరిష్కరించేంతవరకూ తాము నిరసనలు తెలుపుతామని అన్నారు.

## జెవిఆర్ ట్రస్ట్ ద్వారా మోటర్‌లు, పంపు సెట్లు పంపిణీ



అశ్వారావుపేట రూరల్, జనవరి 19 (ప్రభాతవార్త): జలగం వెంగళరావు(జెవిఆర్) చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మండల పరిధిలోని పండువారిగూడెం గిరిజన రైతులకు విద్యుత్ మోటర్‌లు, పంపుసెట్లు మాజీ మంత్రి జలగం ప్రసాదరావు ఆధ్వర్యంలో గురువారం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర విద్యుత్ రెగ్యులేటర్ కమిషన్ చైర్మన్ తన్నీరు శ్రీరంగారావుల చేతుల మీదుగా 44మందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, విద్యుత్‌శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గంగాధర శ్రీనును పరామర్శించిన ఎమ్మెల్యే మెచ్చా



దమ్మపేట, జనవరి 19 (ప్రభాతవార్త): వార్త దినపత్రిక రిపోర్టర్ గంగాధర్ శ్రీనివాసరావును శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు గురువారం పరామర్శించారు. శ్రీనివాసరావు రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో విషయం తెలుసుకున్న మెచ్చా ఆయన ఇంటికి వెళ్ళి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, ఉప సర్పంచ్ దారా యుగందర్, అబ్దుల్‌జిన్నా, యార్లగడ్డ బాబు ఉన్నారు.

## కంటి వెలుగులో 281 మందికి పరీక్షలు

### 65 మందికి కంటి అద్దాలు పంపిణీ

### డాక్టర్ నెల్లూరి చందన

కామేపల్లి, జనవరి 19 (ప్రభాతవార్త): కామేపల్లి మండలం ముచ్చర్ల, బర్లగూడెం గ్రామాలలో తొలిరోజు నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమంలో 281 మందికి కంటి పరీక్షలను చేసి వారిలో అవసరమైన 65మందికి ఉచితంగా కంటి అద్దాలను కూడా అందజేయడం జరిగిందని డాక్టర్ నెల్లూరి చందన తెలిపారు.కంటి వెలుగు కార్యక్రమం, పరీక్షలు, కంటి అద్దాల పంపిణీ వివరాలను ఆమె గురువారం వెల్లడించారు.ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఉచితంగా అందజేస్తున్న విలువైన నాణ్యమైన మందులను, కళ్ళజోళ్ళను వినియోగించుకోవాలని కోరారు.శిబిరానికి వచ్చే వారు కచ్చితంగా ఆధార్ కార్డును వెంట తీసుకొని రావాలని తద్వారా పేరు రిజిస్ట్రేషన్ చేసుకొని పరీక్షలు చేయించుకొని కంటి అద్దాలను పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఈవో బానోత్ దూప్‌సింగ్, పల్లె దవాఖాన డాక్టర్ ఉస్మాన్, సూపర్‌వైజర్ నరేందర్ నాయక్, హెల్త్ అసిస్టెంట్లు శ్రీనివాస్, జి.తిరుమలయ్య, ఏఎన్ఎంలు చంద్రిక, ప్రమీల, ఎస్.రమాదేవి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కంటివెలుగును సద్వినియోగం చేసుకోండి :రాములునాయక్

***కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 19***

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్ అన్నారు. సింగరేణి





మండలంలో కంటివెలుగు కార్యక్రమాన్ని అప్పాయిగూడెం రైతువేదికలో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కంటిపరీక్షలు చేయించుకోవడానికి వచ్చిన మహిళలను, వృద్ధులను యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఇందుకుగాను ఏర్పాటుచేసిన శిబిరాన్ని పర్యవేక్షించారు. పలువురికి కళ్లద్దాలను అందజేసారు కంటి పరీక్షలను పరికరాలను పరిశీలించడంతోపాటు ప్రజలకు ఇబ్బందులు లేకుండా శిబిరంలో వైద్యపరీక్షలు నిర్వహించి మందులతో పాటు కళ్లద్దాలను అందజేయాలని సూచించారు. అనంతరం రైతువేదిక వద్ద మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలనే ఉద్దేశ్యంతో రెండో దఫా కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జూన్ 21వరకు కంటి వెలుగు కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. ప్రతి పంచాయతీలో నిర్ణీత షెడ్యూల్ ప్రకారం అధికారులు రూపొందించిన ఆయా తేదీలలో కంటి పరీక్షలు చేస్తారన్నారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఎన్నోపథకాలను అమలు చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులు దేశానికే మార్గదర్శకంగా నిలుస్తున్నాయన్నారు. అధికారులు ప్రతి గ్రామంలో కంటి వైద్య పరీక్షలు సక్రమంగా జరుగుతున్నాయో లేదో ప్రతి రోజు సమీక్షించాలని కోరారు. కంటి ఆపరేషన్లు అవసరమైన వ్యక్తులకు జిల్లా వైద్యశాలలో సర్జరీలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి అప్పాయిగూడెం సర్పంచ్ అజ్మీర అరుణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాలోతు శకుంతల, వైస్ ఎంపిపి



రావూరి శ్రీనివాసరావు, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పెదబోయిన ఉమాశంకర్, ఇస్లావత్ బన్సీలాల్, అజ్మీర వీరన్న, మల్లెల నాగేశ్వరరావు, బానోతు కుమార్, పప్పుల నిర్మల, అడ్డగోడ అయిలయ్య, కురసం సత్యనారాయణ, బత్తుల శ్రీనివాసరావు, వాంకుడోతు నరేష్, బిచా ్చ నాయక్, షఫీ, మర్సకట్ల రోశయ ్య, నాగేంద్రబాబు, రఘు,ఎంపిడివో చంద్రశేఖర్, ఎంపివో రాజారావు, మండల వైద్యాధికారి గుగులోతు సురేష్, వైద్యులు పాల్గొన్నారు.

# అమ్మకు కష్టం..

## దాతల సాయం కోసం బిడ్డల ఎదురుచూపు





కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 19

కన్నతల్లి అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకోలేని స్థితిలో ఓ నిరుపేద గిరిజన కుటుంబం దాతల సహకారంతో ఎదురుచూస్తున్న వైనమిది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. సింగరేణి మండలం మంగళితండాకు చెందిన దారావత్ రవి, చ ంద్రమ్మ దంపతులకు కుమార్తెలు రూపా., రోజా ఉన్నారు. దివ్యాంగురాలైన చంద్రమ్మ తనకు వచ్చే ఆసరా పెన్షన్‌తో కుటుంబాన్ని పోషించుకుంటూ ఉంది. అయితే ఇటీవల నెల రోజుల క్రితం ఒకేసారి అనారోగ్యానికి గురై మెదడుకు సంబంధించిన వ్యాధితో ఇబ్బందులు పడుతున్న క్రమంలో ఆ కుటుంబ పోషణకు అండగా ఉన్న మేకలను సైతం గత్యంతరం లేని పరిస్థితుల్లో విక్రయించి రెండున్నరలక్షల వ్యయంతో వైద్యసేవలు అందించారు అయినా ఆరోగ్యం కుదుటపడలేదు. ఈ కుటుంబానికి సంబంధించి కూతురు రూప 9వ తరగతి,రోజా 8వ తరగతి చదువుతున్నారు. తల్లి అనారోగ్యానికి గురి కావడంతో తాము చదువుతున్న ఆశ్రమ పాఠశాలను విడిచి తల్లి వద్దే ఉండి సేవలందిస్తున్నారు. ఈ క్రమంలో తల్లిని ఒకవైపు సంరక్షిస్తూ మరోవైపు వైద్యసేవలకు ఆర్థిక స్థోమత లేక ప్రస్తుతం ఇంటి వద్దనే ఉండి దాతల కోసం ఎదురుచూస్తున్నారు. చిన్నవయసు ్లలో ఉన్న ఆ పిల్లలకు రావాల్సిన కష్టం కాదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబం కోసం కూలీ పనులకు కూడా వెళ్తున్నారు. హృదయ విదారకంగా ఉన్న ఈ సంఘటన చూసి దయగల దాతలు తమ వంతు సాయం అందించాలని చిన్నారులు కోరుతున్నారు.

# కంటి వెలుగు శిబిరాలను పర్యవేక్షించిన జడ్పీ సీఈవో అప్పారావు

***కామేపల్లి, ప్రభాతవార్త:***

కామేపల్లి మండలం ముచ్చర్లలో ప్రారంభించిన కంటి వెలుగు శిబిరాన్ని ఖమ్మం జడ్పీ సీఈవో వివి అప్పారావు గురువారం పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కంటి పరీక్షలను పరిశీలించారు.అర్హులైన వారికి కంటి అద్దాలను పంపిణీ చేశారు.అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది భాగస్వామ్యంతో ప్రజలకు కంటి వెలుగు శిబిరం వినియోగం ఆవశ్యకతను వివరించారు. అంధత్వంను సంపూర్ణంగా నిర్మూలించేందుకే కంటి వెలుగు కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తుందని తెలిపారు.ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ శిబిరాలను సద్వినియోగం చేసుకొని పరీక్షలు చేయించుకొని ఉచితంగా కళ్ళద్దాలు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పీవీఎస్ఎన్ గుప్తా, సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ, ఎంపీవో జీవీఎస్, సొసైటీ చైర్మన్ టి. చిదంబరరావు, డాక్టర్ నెల్లూరి చందన, హెచ్ఈవో బి.దూప్‌సింగ్, పంచాయితీ కార్యదర్శి



బి.రవికుమార్, ప్రముఖ సామాజికవేత్త చిలుముల రమేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం బర్లగూడెంలో నిర్వహించిన కంటి వెలుగు శిబిరాన్ని కూడా సీఈవో పర్యవేక్షించారు.






## చిన్నారులను ఆశీర్వదించిన మదన్‌లాల్



***కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 19***

కారేపల్లిలో తురక సాంబ కుమార్తె ఓణీల ఫంక్షన్‌కు వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం చిన్న మడెంపల్లిలో ఇటీవల మృతి చెందిన రాములమ్మ దశదిన కర్మకు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ గ్రామంలోనే ఇటీవల అనారోగ్యంతో మరణించిన కుంజా నాగమ్మ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల జడ్పిటిసి వాంకుడోతు జగన్, జడల వెంకటేశ్వర్లు, జమా మసీదు కమిటి అధ్యక్షులు ఎస్‌కె గౌసుద్దీన్, మన్నదరావు,పోలంపల్లి ఉపసర్పంచ్ మూతి కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, భూక్యా చందానాయక్, ముత్యయ్య,నరేన్, బానోతు జుంకిలాల్, శివాజీ, బానోతు రాజేష్, జడల కల్యాణ్, దారావత్ వికాస్, అప్పారావు, భూక్యా మధు, పొడుగు హరీష్, కోటేశ్వరరావు, హథీరాం, భూక్యా కోటేష్ పాల్గొన్నారు.

## మతసామరస్యాన్ని చాటుకున్న షేక్ షరీఫ్ పాషా





***కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 19***

సింగరేణి మండలం పేరుపల్లిలో శ్రీలక్ష్మీతిరుపతమ్మ వారి మాల ధరించిన 20 మంది స్వాములకు భిక్ష ఏర్పాటుచేయించి షేక్ షరీఫ్‌పాషా మతసామరస్యాన్ని చాటుకున్నారు. మానవ హక్కుల సంఘం రాదా రంగ మిత్రమండలి ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ షరీఫ్ పాషా మాట్లాడుతూ గ్రామంలో అందరం కలిసి మెలిసి జీవిస్తున్నామని అన్ని మతాలను గౌరవించటంతోపాటు తాము సమాజంలో భాగమేనని తెలిపారు. స్వాములకు భిక్ష ఏర్పాటుచేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు ఈ అవకాశం కల్పించిన గురుస్వాములు పాయం హన్మంతరావు, బద్దం వీరబాబు స్వాములకు కృతజ ్ఞతలు తెలిపారు.

## కంటివెలుగును ప్రారంభించిన మాదారం సర్పంచ్

***కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 19***



సింగరేణి మండలం మాదారంలో గల కమ్యూనిటీ హాల్‌లో గురువారం కంటి వెలుగు వైద్యశిబిరాన్ని మాదారం సర్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్, ఎంపిటిసి బాగం రూపానాగేశ్వరరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవడంతోపాటు కళ్లద్దాలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్యశిబిరంలో ఏర్పాట్లు చేసామన్నారు. ప్రతి రోజు వంద నుండి 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించి మందులు,కళ్లజోళ్లను అందజేస్తారన్నారు. సర్జరీ అవసరమైనవారికి జిల్లా ఆసుపత్రికి పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భాగం వెంకటప్పారావు, గుర్రం నరసయ్య, చెరుకూరి వెంకటేశ్వర్లు, మండల వైద్యాధికారి తేళ్ల శ్రేష్ట, కుర్రా శ్రీనివాసరావు, తన్నీరు మధుసూధన్, కావేటి నాగేశ్వరరావు, ఎఎన్ఎం పుష్పావతి, వైద్య బృందం పాల్గొన్నారు

## అంధత్వ రహిత తెలంగాణే లక్ష్యం: ఎంపిపి అలేఖ్య

పెనుబల్లి, జనవరి 19, (ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని మండల పరిధిలోని బయ్యన్నగూడెం, రామచంద్రరావు గ్రామపంచాయితీ ఆవరణలో ఎంపిపి లక్కినేని అలేఖ్య, జట్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు గ్రామ సర్పంచ్‌లతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సంరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అంధత్వరహిత తెలంగాణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని చేపట్టిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ ప్రజలందరూ వయస్సుతో నిమిత్తం లేకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు.



## సత్తుపల్లి మున్సిపాలిటీకి రూ. 30 కోట్లు మంజూరు

### కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన చైర్మన్ మహేష్

సత్తుపల్లి,జనవరి 19,(ప్రభాతవార్త:



సత్తుపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.30 కోట్లు మంజూరు చేశారు. బుధవారం ఖమ్మంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ఆవిర్భావ సభలో ముఖ్యమంత్రి ఖమ్మం జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా సత్తుపల్లి మున్సిపాలిటీకి రూ.30 కోట్లు విడుదల చేస్తూ వేధిక పై ప్రకటించడం జరిగింది. దీంతోపాటు నియోజకవర్గానికి ప్రతి గ్రామ పంచాయితీకి రూ. 10 లక్షల చొప్పున మరియు నియోజకవర్గంలోని మేజర్ పంచాయితీగా ఉన్న కల్లూరు, తల్లాడ, గ్రామ పంచాయితీలకు రూ. 10 కోట్లు చొప్పున మంజూరు చేస్తున్నట్లు ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రకటించారు. సత్తుపల్లి మున్సిపాలిటీతో పాటు నియోజకవర్గంలో పలు గ్రామ పంచాయితీలలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో ఎంతో అభివృద్ధి కార్యక్రమాలు చే పడుతున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్రను అభినందిస్తూ నియోజకవర్గమైన సత్తుపల్లి మున్సిపాలిటీ మునుముందు ఇంకా మరింతగా అభివృద్ధి చెందాలని రూ. 30 కోట్లు సీఎం విడుదల చేశారు. సత్తుపల్లి అభివృద్ధికై రూ. 30 కోట్లు నిధులు మంజూరు చేసినందుకు సీఎం కేసీఆర్‌కు ఈ స ందర్భంగా మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ కృతజ్ఞతలు తెలిపారు. గతంలో సత్తుపల్లి మున్సిపాలిటీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మున్సిపల్, ఐటీ శాఖ మాత్యులు కేటీఆర్ ద్వారా గతంలో రూ. 30 కోట్లు మంజూరు చేయించారని అట్టి నిధులతో మున్సిపాలిటీలోని పలు వార్డులలో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని, ఇంకా మిగిలి వున్న వార్డులలో సీఎం కేసీఆర్ విడుదల చేసిన రూ. 30 కోట్లతో పనులు చేపట్టనున్నట్లు మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ తెలిపారు.

## ప్రతి గ్రామ పంచాయితీకి రూ. 10 లక్షలు మంజూరు చేసిన సీఎం :

నిధులులేక ఇబ్బందులు పడుతున్న గ్రామ పంచాయితీలకు సీఎం కేసీఆర్‌బుధవారం ఖమ్మంలో జరిగిన బీఆర్ఎస్ ఆవిర్భావ మహా సభలో ఒకొక్క గ్రామ పంచాయితీకి రూ. 10 లక్షల చొప్పున మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే సత్తుపల్లి నియోజకవర్గంలోని 10 వేలకుపైగా ఉన్న గ్రామ పంచాయితీలైన తల్లాడ, కల్లూరు మేజర్ గ్రామ పంచాయితీలకు ఒకొక్క పంచాయితీకి రూ. 10 కోట్లు చొప్పున నిధులు మంజూరు చేస్తున్నట్లు సీఎం కేసీఆర్ ఈ సందర్భంగా ప్రకటించారు. గత కొంత కాలం నుంచి నిధుల లేక ఇబ్బందులు పడుతున్న గ్రామర పంచాయితీలకు ముఖ్యమంత్రి ఖమ్మం సభలో ప్రతి గ్రామ పంచాయితీకి రూ. 10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటిండం పట్ల ఆయా గ్రామ పంచాయితీలోని సర్పంచ్‌లకు కొంత ఊరట కల్పించినట్లయింది . పంచాయితీలోని నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్‌కు సత్తుపల్లి సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు, గంగారం సర్పంచ్ మందపాటి శ్రీనివాసరెడ్డి, కొత్తూరు , బేతుపల్లి, కాకర్లపల్లి, సర్పంచ్‌లు ఒగ్గు విజయలక్ష్మీ శ్రీనివాసరెడ్డి, పాకాలపాటి శ్రీనివాసరావు,కంచర్ల రమాదేవి, నాగేశ్వరరావులు సీఎం సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష షెడ్యూల్

పెనుబల్లి, జనవరి 19, (ప్రభాతవార్త


తెలంగాణ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష షెడ్యూల్ ప్రకటించడం జరిగిందని ప్రిన్సిపాల్ కాసగాని నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో 100 సీట్లు, 7, 8, 9, 10 తరగతులలో ఖాళీ అయిన సీట్లను ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఆంగ్ల మాధ్యమంలో పేద, మధ్య తరగతి విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో తెలంగాణ మోడల్ స్కూల్ ఎప్పుడు ముందుంటుందని, ఈ అవకాశాన్ని పెనుబల్లి, కల్లూరు, సత్తుపల్లి మండలాల విద్యార్థులు ఉపయోగించుకోవాలని తెలిపారు. పరీక్ష తేది ది. 16.04.2023 అని, దరఖాస్తు చివరి తేది ది. 15.02.2023 అని ప్రిన్సిపాల్ తెలిపారు.

## మండలంలో కంటి వెలుగు ప్రారంభం



తల్లాడ, జనవరి 19, (ప్రభాతవార్త

మండల పరిధిలోని పినపాక గ్రామంలో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంటి పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం రోజుకు ఎంత మందికి పరీక్షలు నిర్వహిస్తారని వైద్యాధికారి రత్నమనోహర్, కంటి వెలుగు ఇంఛార్జి రితుజులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ ఆంజనేయులు, ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, జట్పిటిసి దిరిశాల ప్రమీల,



బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకటలాల్, సర్పంచ్ తేళ్ళపుట్ట స్వరాజ్యం, ఉప సర్పంచ్ వజ్రాల రామిరెడ్డి, సొసైటి డైరెక్టర్ కంపాటి జమలయ్య, మాజీ ఎంపిటిసి తాళ్ళూరి నరసింహ, ఎంపిడిఓ రవీంద్రారెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ కొత్తా పెద్ద పుల్లయ్య, వైద్య సిబ్బంది, జోనల్ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడిడ, రైతు సమితి అధ్యక్షులు గుండ్ల నాయ్య, నాయకులు బొడ్డు వెంకటేశ్వరరావు, జివిఆర్ తదితరులు పాల్గొన్నారు.

బిల్లుపాడులో...

మండల పరిధిలోని బిల్లుపాడులో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ జక్కంపూడి ప్రేమలత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సామినేని వాణి, పంచాయితీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.





## నిరుపేద క్రీడాకారులకు

## తోపుడు బండి ఫౌండేషన్ స్పోర్ట్స్ కిట్ల అందజేత

కల్లూరు, జనవరి 19, (ప్రభాతవార్త



తోపుడు బండి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హాకీంపేట క్రీడా పాఠశాలలో శిక్షణ పొందుతున్న డి. అనిల్ కుమార్, నక్షత్ర అనే నిరుపేద క్రీడాకారులు ఇద్దరికి స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. ఆర్థిక స్థోమత సరిగా లేకపోవడంతో వారికి ఈ కిట్లను అందజేశారు. వారికి వరుగు పందెం ఇంప్రూవ్ చేయడం కొరకు స్పైక్స్ అలాగే యోగా మేట్ కూల్ డౌన్ మ్యాట్ స్పోర్ట్స్ డ్రెస్‌కిట్ బ్యాక్ ఇద్దరు కూడాను రూ. 4వేల విలువగల క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ క్రీడా సామర్థ్యంతో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి, మంచి నైపుణ్యాన్ని పెంపొందించుకొనుటకు మెళకువలు నేర్చుకొని జాతీయ స్థాయిలో రాణించాలని ఈ సందర్భంగా తోపుడు బండి ఫౌండేషన్ అండ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సాధిఖ్ అలి అభినందించి, క్రీడా ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల వ్యాయామ విద్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అదనపు కరెంట్ బిల్లులతో బాదుడే బాదుడు

### లబోదిబో మంటున్న కప్పలబంధం ప్రజలు..



కల్లూరు, జనవరి 19, (ప్రభాతవార్త



మండల పరిధిలోని కప్పలబంధం గ్రామంలో రూ. 330 బిల్లు గాను రూ. 900లు, రూ. 950లు అదనపు బిల్లులు వసూలు చేస్తున్నారని ఆ గ్రామ ప్రజలు విద్యుత్‌శాఖ వారిని నిలదీశారు. ఆ గ్రామ ప్రజలు నార్త్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కమిటీ ఎప్పుడూ లేని విధంగా ఈ సంవత్సరం ప్రతి పేద కుటుంబంపై రైతుపై, గ్రామంలో నివశిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాల అందరిపైనా అదనపు బిల్లులు వసూలు చేస్తున్నారని గ్రామ ప్రజలు రోడ్డెక్కారు. దీనిపై సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చినా ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం చెల్లించాలని వారు విద్యుత్ వినియోగదారులకు తెలిపారు. మేము అదనపు బిల్లులు కట్టము, మేము వాడుకున్న కరెంట్‌కు మాత్రమే కడతామని గ్రామ ప్రజలంతా ఏక నిర్ణయంతో గురువారం కప్పలబంధం గ్రామంలో కరెంట్ బిల్లులు చెల్లించారు. ఈ అదనపు బిల్లులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నేడు దుకాణాల బహిరంగ వేలం

కల్లూరు, జనవరి 19, (ప్రభాతవార్త

పట్టణ పరిధిలోని పుల్లయ్య బంజర రహదారిలో ఉన్న మహాశివరాత్రి సందర్భంగా దుకాణంలో నిర్వహణ కొరకు కొబ్బరి చిప్పలు, మిఠాయిలు, పలు రకాల దుకాణముల నిర్వహణ కొరకు ధరావత్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని నిర్వాహకులు ఎస్సీడి ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆలయ ఆవరణలో బహిరంగ వేలం జరుగుతుందని పేర్కొన్నారు. ఆసక్తిగలవారు డిపాజిట్ చెల్లించి పాల్గొనవచ్చని తెలిపారు. పూర్తి వివరాలకు సంప్రదించాలని తెలిపారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మదన్‌లాల్

వైరా, జనవరి19,(ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ పరిధిలో 9వ వార్డులో కమ్మవారి కళ్యాణ మండపంలో జరిగిన ఆత్మకూరి శేషగిరి కుమారుడు వివాహ వేడుకల్లో పాల్గొన్న వైరా మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్‌లాల్ నూతన దంపతులు భరద్వాజ, శాంతిప్రియ పద్మలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, పాముల వెంకటేశ్వర్లు, మదుపల్లి క్రిష్ణ, మాదినేని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# అంధత్వ రహిత తెలంగాణ ఏర్పాటే ప్రభుత్వ ధ్యేయం



**నేలకొండపల్లి, జనవరి 19 ప్రభాతవార్త:** అంధత్వ రహిత తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వ ధ్యేయమని నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమాన్ని గురువారం నేలకొండపల్లి, బోదులబండ గ్రామాల నందు ఆయా గ్రామాలలోని పిహెచ్‌సిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిభిరాలను వారు ప్రారంభించారు. కంటి పరీక్షలు చేయించుకున్న పలువురికి కళ్ళజోళ్ళను వారు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎంపిపి వజ్జ రమ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి మాట్లాడుతూ కంటి వెలుగుతో ప్రతి ఇంట్లో వెలుగులు నింపుతాయని వారు చెప్పారు. కంటి చూపు మందగించినా హస్పిటల్‌కు పోలేక అంధకారంలో మగ్గుతున్న పేదలకు, వృద్దులకు కంటి వెలుగుతో ఆదుకునేందుకు రాష్ట్ర బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఈ కార్యక్రమంను చేపట్టిందని వారు చెప్పారు. ఈ కంటి వెలుగు కార్యక్రమంను ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డి, మండల తహసీల్దార్ దార ప్రసాదు, నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, ఎంపిటిసి మెంబర్‌లు బొడ్డు బొందయ్య, శీలం వెంకటలక్ష్మి, నేలకొండపల్లి ఎస్సై జి.స్రవంతి, ఎంపివో శివ, బోదులబండ గ్రామ సర్పంచ్ అనగాని అనిత, నేలకొండపల్లి, బోదులబండ పిహెచ్‌సిల మెడికల్ ఆఫీసర్‌లు రచ్చ శ్రావణ్‌కుమార్, డాక్టర్ శేషాద్రి గీత, పిహెచ్‌ఎన్ చావ దుర్గ, ఐకేపి ఏపిఎం బి.అశోకరాణి, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్‌లు, వైద్య సిబ్బంది, పలువురు బిఆర్‌ఎస్ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బెంగుళూరు రోడ్డు ప్రమాదంలో ఎమ్మెల్యే మధు సోదరుని కుమారుడు మృతి



**తిరుమలాయపాలెం, , ప్రభాతవార్త :** బెంగుళూరు నగరంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన యువకుడు మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూధన్ సోదరుడు తాత విశ్వేశ్వరరావు, నాగమణి దంపతుల కుమారుడైన తాత నిఖిల్ (27) బెంగుళూరులో సాఫ్ట్ వేర్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్నారు. గురువారం ఎప్పటిలాగే విధులకు హాజరయ్యేందుకు ఉదయం తన కారులో బయలుదేరి వెలుతుండగా మార్గమధ్యంలో టిప్పర్ అతివేగంగా వచ్చి కారుని ఢీ కొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న నిఖిల్ అక్కడికక్కడే మృతిచెందాడు. తాత వెంకట కృష్ణయ్య, కమలమ్మ దపంతులకు ముగ్గురు కుమారులు అయినా తాత విశ్వేశ్వరరావు, మధుసూదన్, రవీందర్, పెద్ద కుమారుడు విశ్వేశ్వరరావు సెంట్రల్ విద్యుత్ శాఖలో జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వహించి ఇటీవలే పదవి విరమణ చేశారు. తాత విశ్వేశ్వరరావు నాగమణిల దంపతులకు కూతురు కుమారుడు కాగా కూతురికి 2 సంవత్సరాలక్రితం వివాహం జరిగింది. గురువారం బెంగుళూరులో నిఖిల్ మృత్యువాతతో పిండిప్రోలు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు రోధిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది. అఖిల్ అంత్యక్రియలు శుక్రవారం పిండిప్రోలులో జరుగుతాయి.

# పేద ప్రజల కోసమే కంటి వెలుగు పథకం





**తిరుమలాయపాలెం, , ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు కంటి వెలుగు పథకం రూపుదిద్దుకుందని ఎంపీపీ బోడ మంగీలాల్ అన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని రఘునాథపాలెం, జోగులపాడు గ్రామాల్లో 2వ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువరాం ఎంపీపీ బోడామంగీలాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి కళ్ళద్దాలు, మందులు అవసరమైన వారికి శస్త్రచికిత్సలు చేయించడం జరుగుతుందని తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్ళి వైద్యం వేయించుకునే సోమ్మత లేని పేద ప్రజల కోసం సీఎం కేసీఆర్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని వెల్లడించారు. వైద్య సిబ్బంది గ్రామాలోలన ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు కంటి వెలుగు ఆవశ్యకతను వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి జేడీఏ విజయనిర్మల, కో ఆప్షన్ షేక్ సైపుద్దీన్, ఎంపీడీవో జయరాం, వైద్యాధికారి రామారావు, వసుంధర, సర్పంచులు నల్లబెల్లి లింగన్న, నీరుడు దేవభాగ్యమ్మ, ఎంపీటీసీ అంబేడ్కర్, రజిత, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కంటి వెలుగును ప్రారంభించిన హరిప్రియ





**ఇల్లెందు, ప్రభాతవార్త :** రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ప్రారంబించారు. వంద రోజుల పాటు రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం ఉంటుందన్నారు. ఇల్లెందు పట్టణంలో 7,19 వార్డుల్లో, మండల పరిధిలోని సుభాషనగర్ పంచాయతీలో కేంద్రాలు ఉంటాయని తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును ప్రారంభించిన సర్పంచ్ లక్ష్మీవెంకన్న

**ముదిగొండ,జనవరి 19, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు 2వ విడతను ముదిగొండ గ్రామ పంచాయితీ కార్యాలయంలో జడ్పీటీసీ పసుపులేటి దుర్గ, సర్పంచ్ మందారపు లక్ష్మీ వెంకన్నలు ముదిగొండ వైద్య అదికారిని అరుణాదేవితో కలిసి ప్రారంభించారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో సూర్యనారాయణ, అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## కేసిఆర్, కందాళ చిత్రపటాలకు పాలాభిషేకం



**నేలకొండపల్లి, జనవరి 19 ప్రభాతవార్త:** ఖమ్మం నగరంలో జరిగిన బిఆర్ఎస్ బహిరంగసభలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీకి రూ.10కోట్లు నిధులు ఇస్తామని ప్రకటించడం పట్ల గురువారం నేలకొండపల్లి పట్టణ బిఆర్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కేసిఆర్, పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో స్దానిక పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, కార్యదర్శి గోలుసు రవి, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మి, బిఆర్ఎస్ నాయకులు నంబూరి సత్యనారాయణ, కొండా కనకప్రసాదు, పగిడికత్తుల రాంబాబు, వెంకయ్య, ఆదాం, ఖాలీద్, వాక శ్రీనాధ్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి వైఎస్ షర్మిల రూ.25వేలు ఆర్ధిక సాయం



**నేలకొండపల్లి, జనవరి 19 ప్రభాతవార్త:** ఇటీవల బుద్దారం గ్రామం నందు అనారోగ్యంతో మృతి చెందిన కనపర్తి నర్సింహరావు మృతిని పురస్కరించుకుని వెస్సార్‌టిపి అధినేత్రి వైఎస్ షర్మిల ఆధేశాల మేరకు గురువారం మృతుడి కుటుంబానికి వైఎస్ షర్మిల వ్యక్తిగత సహాయకుడు నంద్యాల రవీందరరెడ్డి రూ.25వేలు ఆర్ధిక సహాయంను అందచేసారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌టిపి పాలేరు నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుపులేటి సైదులు, మండల ప్రధాన కార్యదర్శి చిట్యాల సైదాబాబు, మండల నాయకులు బోయిన ఉపేందర్, మేదరమెట్ల కాశీబ్రహ్మం, జిడుగు గోపి, చంటి, కందుకూరి ఉదయ్‌కుమార్, ఆర్.నాగేశ్వరరావు, పర్వత చంద్రయ్య, జోగిరెడ్డి, సైదులు, మీర, సాయిలు, మేదరమెట్ల గోపి, కనపర్తి వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను ఫోన్‌లో అభినందించిన సీఎం



**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఖమ్మంలో జరిగిన భారీ బహిరంగ సభను విజయవంతం చేయడంలో ఇల్లెందు నియోజకవర్గం నుంచి భారీ జన సమీకరణ చేసినందుకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియను అభినందించారు. గురువారం సీఎం స్వయంగా ఎమ్మెల్యేకు ఫోన్ చేసి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



# అత్యంతప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు

**- ప్రతిఒక్కరు కంటివెలుగును వినియోగించుకోవాలి**

**- మణుగూరు మున్సిపాలిటీలో కంటివెలుగును ప్రారంభించిన ప్రభుత్వవిప్ రేగా**




మణుగూరు, ప్రభాతవార్త, జనవరి19: ప్రతిఒక్కరు కంటివెలుగును వినియోగించుకోవాలని, అందత్వాన్ని నివారించేందుకు కంటివెలుగు పథకాన్ని రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మున్సిపాలిటీ కోటకట్ట ఏరియా హరిజనవాడలో 2వ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన కంటివెలుగు పథకం మొదటిదశ విజయవంతమైందన్నారు. కంటివెలుగుతో ఎన్నో కుటుంబాల్లో వెలుగులు నింపారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం 2వ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. పినపాక నియోజకవర్గంలో వందరోజులపాటు ప్రత్యేక శిబిరాల్లో కంటిపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లజోళ్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కంప్యూటరైజ్డ్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, కళ్లద్దాలు అందజేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ 2వ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్‌తో పాటు పలురాష్ట్రాల సీఎంలు, మాజీ ముఖ్యమంత్రులు ఖమ్మంలో ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ కె.నాగరాజు, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సూరింటెండెంట్ డాక్టర్ విజయ్‌కుమార్, మణుగూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివకుమార్, ఆర్ఎంవో డాక్టర్ నరేష్, నేత్రవైద్యాధికారి జి.సంజీవరావు, అసిస్టెంట్ మలేరియా అధికారి గొంది వెంకటేశ్వర్లు, స్పెషల్‌ఆఫీసర్ అలీమ్, టీఆర్ఎస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## భూ సేకరణ పెండింగ్‌పై సమగ్ర నివేదిక అందజేయాలి : కలెక్టర్

కొత్తగూడెం, జనవరి 19 - ప్రభాతవార్త:




ప్రాజెక్టులు వారీగా భూ సేకరణ పెండింగ్‌పై సమగ్ర నివేదిక అందజేయాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీరాజ్, గిరిజన ఇంజనీరింగ్ విభాగం, సర్వే అండ్ ల్యాండ్ సేకరణ అధికారులతో సమీక్షించారు. వివిధ అంశాలకు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియ ఫిబ్రవరి 1వ తేదీ వరకు పరిష్కరించాలని చెప్పారు. తహసీల్దర్ల పరిధిలో పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి ఫిర్యాదులు తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్‌వో అశోక్ చక్రవర్తి, పీఆర్ ఈఈ సుధాకర్, గిరిజన సంక్షేమశాఖ ఈఈ తానాజీ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి, డీఆర్‌వో అశోక చక్రవర్తిలు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని సందర్శించిన మల్టీ జోన్ I ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి

**- జిల్లా పోలీసు అధికారులతో ఎస్పీ కార్యాలయంలో సమీక్ష**



కొత్తగూడెం క్రైం, జనవరి 19 - ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని సందర్శించిన మల్టీ జోన్ 1 ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి గురువారం జిల్లాలో పర్యటించారు. ముందుగా ఎస్పీ కార్యాలయానికి చేరుకున్న ఐజీపీని ఎస్పీ డాక్టర్ వినీత్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా సాయుధ దళ పోలీసుల చేత గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఎస్పీ కార్యాలయాన్ని పరిశీలించి కాన్ఫరెన్స్ హాల్‌లో సీఐ, ఆపై స్థాయి అధికారులందరితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి జిల్లాలోని స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ సాయిమనోహర్, భద్రాచల ఏఎస్పీ రోహిత్‌రాజు, ఏఎస్పీ అక్షాంశ్ యాదవ్, కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు, ఇల్లెందు డీఎస్పీ రమణమూర్తి, మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు, పాల్వంచ డీఎస్పీ సత్యనారాయణ, డీసీఆర్‌బీ డీఎస్పీ నందీరాం, ఏఆర్ డీఎస్పీ విజయ్‌బాబు, సీఐలు పాల్గొన్నారు.





## రామయ్య సేవలో నేషనల్ హ్యూమన్‌రైట్స్ కమిషనర్

**-మదన్‌గోపాల్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పీవో**



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :: నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ న్యూఢిల్లీ నుండి మదన గోపాల్ భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు. గురువారం స్వామివారి దర్శనానికి వచ్చిన ఆయనకు దేవాలయం పర్యవేక్షకుడు కత్తి శ్రీనివాస్ ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా అర్చక స్వాములు బలపీఠం వద్ద పూజలు చేసిన అనంతరం స్వామివారి గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం లక్ష్మీ తాయారు అమ్మవారిని, ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. అర్చక స్వాములు నేషనల్ హ్యూమన్ రైట్ కమిషన్ మదన్ గోపాల్‌కి స్వామి వారి పట్టు వస్త్రాలు, తీర్థప్రసాదాలు అందించి స్వామి వారి విశిష్టత తెలిపి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఐటీడీఏలోని హౌసింగ్ గెస్ట్ హౌస్‌లో జిల్లా కలెక్టర్ అనుదీప్, ప్రాజెక్ట్ అధికారి గౌతమ్ పోట్రూ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా, ఐటీడీఏ ద్వారా గిరిజనులకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ఆయనకు తెలియజేశారు. చీఫ్ కన్జర్వేటర్ ఫారెస్ట్ బీమానాయక్, డీఎఫ్ఓ రంజిత్‌నాయక్, ఏటిడిఓ నర్సింగరావు, ఆర్ఐ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.





## యూసుఫ్ కప్ విజేత బూర్గంపహాడ్

బూర్గంపహాడ్, ప్రభాతవార్త : బూర్గంపహాడ్ మండల కేంద్రంలో జరుగుతున్న యూసుఫ్ మెమోరియల్ క్రికెట్ కప్ ఫైనల్ మ్యాచ్ హోరా హోరీగా సాగింది. ఫైనల్‌లో బూర్గంపహాడ్, పాల్వంచ జట్లు తలపడగా మొదట బ్యాటింగ్ చేసిన శ్రీరామ్ ఎలెవన్ పాల్వంచ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 92 పరుగులు చేసిది. 93 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన మని ఎలెవన్ బూర్గంపహాడ్ జట్టు 14.1 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి విజయం సాధించి ట్రోఫీ గెలుచుకుంది. బూర్గంపహాడ్ జట్టులోని బ్యాట్మాన్ ప్రేమ్ 22 పరుగులు చేసి బౌలింగ్‌లో 2 వికెట్లు తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గెలుచుకున్నాడు. ఈ బహుమతి ప్రధానోత్సవ




కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా స్థానిక జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ .. క్రీడలు అనేవి యువతలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలిసి తీసి వారి ప్రతిభను ప్రపంచ నలుమూలలు చాటిచెప్పడానికి దోహదపడతాయని తెలిపారు. ఈ టోర్నమెంట్ కూడా 15 సంవత్సరాలుగా నిర్వహించడం హర్షనీయమన్నారు. బూర్గంపహాడ్ యువత ఆదర్శప్రాయులన్నారు. తదనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. టోర్నీ స్పాన్సర్ ఐటీసీ టీఎన్‌టీయూసీ ప్రెసిడెంట్ కనకమేడల హరిప్రసాద్, బొల్లి రామారావులు క్యాష్ ప్రైజ్‌ను విజేతలకు అందజేయగా, ట్రోఫీ స్పాన్సర్స్ దేగల రాజుయాదవ్ విజేతలకు ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జక్కం సర్వేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ బొల్లు రవి, టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి రామ్‌కోటిరెడ్డి, హై స్కూల్ హెడ్మాస్టర్ జాన్సన్, మల్లారెడ్డి, ఆర్గనైజింగ్ కమిటీ సోహైల్‌పాషా, సర్వేశ్వరరావు, గోనెల నాని, భజన సతీష్, అబ్దుల్‌సలీం, సారధి, సత్తిపండు, మంద ప్రసాద్, తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.